




అనుదినం జనస్వరం
నవతెలంగాణ
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
గురువారం 23 ఫిబ్రవరి 2023







మంత్రి కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధం

పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
రామన్న రాకతో బీఆర్ఎస్ లో ఉత్సాహం
అంబేద్కర్ స్టేడియంలో 50వేల మందితో భారీ బహిరంగసభ
భారీగా తరలిరానున్న పార్టీ శ్రేణులు, ప్రజలు
గండ్ర దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి..




నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు(గురువారం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు సర్వం సిద్ధమైంది. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రా రంభోత్సవాలు చేయనున్నారు. కేటీఆర్‌తోపాటు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి ప్రశాంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర బీసీ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, హాజరుకానున్నారు. రామ న్న రాకతో బీఆర్ఎస్‌లో నూతన ఉత్సాహం నెలకొంది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభకు 50వేల జనాభాను తరలించేందుకు సమాయత్తమ య్యారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వరంగల్ రూరల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఒక్క రోజు పర్య టన నిమిత్తం వస్తున్న ఆయనకు ఘనంగా స్వాగతించేందుకు గండ్ర దంపతులు భారీ ఏర్పాట్లు చేశారు. భూపాలపల్లి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఫ్లెక్సీలు హోల్డింగులు తోరణా లతో గులాబీ మయమైంది. భారీగా స్వాగత ఏర్పాట్లు జరు గుతున్నాయి. కూడలిలో బీఆర్ఎస్ జెండాలు రెపరెపలా డుతున్నాయి.భూపాలపల్లి శివారు ప్రాంతాల నుండి మొదలు జిల్లా వరకు ఘనంగా స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. డివైడర్ల మీదుగా గులాబీ జెండాలను అలంకరించారు.

ఏర్పాట్లు పూర్తి చేసిన గండ్ర దంపతులు

మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రాక ఎమ్మెల్యే గండ్ర దంపతులు ఏర్పాటు పూర్తి చేశారు. గత పది రోజులు గా నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి జన సమీకరణకు సలహాలు సూచనలు అం దించి 50 వేలమంది జనాభాను తరలించేందుకు సమాయ త్తమయ్యారు. సీఎం కెసిఆర్, పురపాలక మంత్రి కెటిఆర్ వరాలజల్లు కురిపించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే కేటీఆర్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గండ్ర దంపతులు పరిశీలించారు. సభ నిర్వహణ ఏర్పాట్లపై ఆరా తీశారు. అనంతరం అధికారుల పర్యవేక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలె త్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని నిర్వాహకులకు సూచిం చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను కోరారు. కాగా ఎస్పీ సురేందర్ రెడ ఆధ్వర్యంలో 1 అదనపు ఎస్పి, 9 మంది డీఎస్పీలు, 20మంది సీఐలు 81 మంది ఎస్ఐలు, 889 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటన వివరాలు ..

నేడు ఉదయం 9:30 గంటలకు హైదరాబాద్ సీఎం క్యాంప్ ఆఫీసు నుండి బయలుదేరి బేగంపేటకు చేరుకుంటారు. 9:45కు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 10 :45 కు గణపురం మండల కేంద్రానికి చేరుకుంటారు. 11 గంటలకు అక్కడ నిర్మించిన నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి 11:30 గంటలకు ఘనపురం మండలం గాంధీనగర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నీ మంజూరు నగర్ లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కార్మికుల సౌక ర్యార్థం రూ. 210 కోట్లతో నిర్మించిన 900 క్వార్టర్లను ప్రారంభిస్తారు. 12:30 కు రూ. 3కోట్ల నిధు లతో నిర్మించిన ఆర్ అండ్ ప్రభుత్వ అతిథి గృహం ప్రారంభిస్తారు. 12:45కు బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. 1:15 నిమిషా లకు రూ. 23లక్షలతో నిర్మించిన దివ్యాంగుల కమ్యూనిటీ భవనం,1:35 కు వెలిశాల పల్లిలో పేదల కోసం నిర్మించిన 994 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి కెటిఆర్ ప్రారంభిస్తారు. అనంతరం 2 గంటలకు జిల్లా కేంద్రంలోని సుభాషనగర్ కాలనీలో రూ.4.5 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియాన్ని రూ. 12లక్షలతో నిర్మించిన సమీకత మార్కెట్ సముదాయం వీధి వ్యాపారుల కోసం నిర్మించిన స్ట్రీట్ వెండ ర్స్ మార్కెట్‌ను ప్రారంభిస్తారు. 2: 15కు జిల్లా గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేస్తారు. భోజన విరామం తీసు కుంటారు. అనంతరం 2:45కు అంబేద్కర్ స్టేడియంలో ఏర్పా టుచేసిన భారీ బహిరంగసభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. 5:30 కి జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 6:30 కి హైదరాబాద్ బేగంపేటకు చేరుకొని, 6:45 కు సీఎం క్యాంప్ ఆఫీస్ కు చేరుకుంటారు.







బహిరంగ సభాస్థలి ఏర్పాట్లను పరిశీలన



నవతెలంగాణ-వేలేరు

ఈ నెల 27 న రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి కేటీఆర్ స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ పర్యటన సందర్భంగ వేలేరు మండలం షోడశపల్లి గ్రామ శివారు, పీచర క్రాస్ రోడ్డు వద్ద బహిరంగ సభ స్థల ఏర్పాట్లను బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య, రాష్ట్ర రైతు బంధు చైర్మన్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, వరంగల్ సీపీ ఏ వి రంగనాథ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, వేలేరు బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా మొరం తరలిపు.. నాలుగు టిప్పర్లు పట్టివేత

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని గుట్టల్లో రాత్రి వేళల్లో అక్రమార్కులు అక్రమంగా మొరం తరలిస్తున్న నాలుగు ట్రిప్పర్లను పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ యూనిట్ సీఐలు రాకేష్, అనిల్ తెలిపారు. పెద్ద మొత్తంలో అక్రమంగా మొరం తరలిస్తున్నారని సమాచారం మేరకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రత్యేక తనిఖీలు పెట్టారు. అక్రమంగా మొరం తరలిస్తున్న నాలుగు ట్రిప్పర్లను మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకుని సీజ్ చేసి, పోలీస్ స్టేషన్లో స్టేషన్ ఇంచార్జ్ బి. వెంకట్రాం నాయక్ కు అప్పగించినట్లు వారు తెలిపారు.

ఎసిడి ఛార్జీల వసూలు చట్ట విరుద్ధం

- విద్యుత్ నష్టాలకు గల కారణాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి..
- టీఎస్ఈఆర్సీలో డిమాండ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అదనపు వినియోగ డిపాజిట్ (ఎసిడి)ని వసూలు చేయడం చట్ట విరుద్ధమని వివిధ సంఘాల నేతలు స్పష్టం చేశారు. బుధవారం ఉదయం హన్మకొండ జిల్లా కలెక్టరేట్లో టిఎస్ఇఆర్సీ ఛైర్మన్ తన్నీరు రంగారావు నేతృత్వంలో ఎన్పిడిసిఎల్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ ఆవశ్యకత రిటైల్ సరఫరా ధరలు, క్రాస్ సబ్సిడీ సర్ఛార్జీలు, విద్యుత్ కొనుగోళ్ల ట్రూ అప్ ఛార్జీలపై బహిరంగ విచారణ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నేతలు, సంస్థల బాధ్యులు హాజరై అదనపు వినియోగ డిపాజిట్ (ఎసిడి) వసూలు చేయడంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ సంస్థల నుండి చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేయడంలో ఎన్పిడిసిఎల్ విఫలమైందన్నారు. 42.83 శాతం ఎన్పిడిసిఎల్ నష్టాల్లో వుందని చెబుతున్న అధికారులు నష్టానికి గల కారణాలను బహిర్గతం చేయడం లేదన్నారు. టిఎస్ఇఆర్సీ బహిరంగ విచారణలో సుమారు 180 మంది కంపెనీ ఇంజనీర్లు పాల్గొంటే కనీసం 50 మంది కూడా ఇతరులు పాల్గొనకపోవడం గమనార్హం. నిర్మల్ జిల్లా కోరెకంటి గ్రామానికి గత నాలుగేండ్లుగా అడుగుతున్నా నేటికీ త్రీఫేజ్ కరెంటు సౌకర్యం కల్పించలేదు. కమిషన్ సభ్యులు మనోహర రాజు, బి. క్రిష్ణయ్య



పాల్గొన్నారు. టిఎస్ఇఆర్సీ బహిరంగ విచారణలో అదనపు వినియోగ డిపాజిట్ (ఎసిడి) ఛార్జీలపై సంఘాలు, నేతలు భగ్గుమన్నారు. ఎసిడి ఛార్జీల వసూలు చట్టవిరుద్ధమని, ఇది ప్రజలకు భారంగా పరిణమించిందన్నారు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్తు ఎక్కడా 24 గంటలు ఇవ్వడం లేదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి జడ్పీటిసి సభ్యురాలు సున్నం నాగమణి ఈ విషయాన్ని స్పష్టం చేశారు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్తు సరఫరా సమయపాలన పాటించకపోతే పంటలు ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆదిలాబాద్, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డి డైరెక్టర్ బి. వెంకటేశ్వర్‌రావు, ఐపిసి అండ్ ఆర్ఎపి పి. గణపతి, కమర్షియల్ డైరెక్టర్ పి. సంధ్యారాణి, ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, ఇన్‌ఛార్జి డైరెక్టర్ వి. తిరుపతిరెడ్డి, సిజిఎంలు, ఎస్ఇలు, డిఇలు తదితరులు పాల్గొన్నారు.

డెవలప్‌మెంట్ ఛార్జీలు 50 శాతం వాపస్ ఇవ్వాలి

: జి ప్రభాకర్‌రెడ్డి, హన్మకొండ

ఎన్పీడిసిఎల్ కంపెనీ పరిధిలో వినియోగదారులకు నోటీసు ఇవ్వకుండనే 100 శాతం డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేశారు. లోడ్‌ను బట్టి నెలరోజుల ముందు నోటీసు జారీ చేయాలి. ఇది చేయలేదు. అందరికీ డెవలప్‌మెంట్ ఛార్జీలు 100 శాతం పెంచారు. ఎస్పిడిసిఎల్‌లో డెవలప్‌మెంట్ ఛార్జీలు 50 శాతం తగ్గించి వినియోగదారులకు వాపస్ ఇచ్చారు. అదేమాదిరిగా ఉత్తర మండలంలో కూడా డెవలప్‌మెంట్ చార్జీలను 50 శాతానికి తగ్గించి మిగతా 50 శాతం వాపస్ ఇవ్వాలి. వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఎక్కడా ఇవ్వడం లేదు. నిర్దిష్ట కాల వ్యవధి ప్రకారం వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయాలి. రైతులకు ఏ సమయంలో కరెంటు వుంటుందో తెలిసేలా చర్యలు చేపట్టాలి. ఎసిడి ఛార్జీలు 2016 నుండి ప్రతియేటా వసూలు చేయాల్సి వుంది. ఏకంగా ఇప్పుడే ఎసిడి ఛార్జీలను 200-300 శాతం పెంచి వసూలు చేయడంతో ప్రజలపై తీవ్ర భారం పడింది. ఎసిడి ఛార్జీలు ప్రతియేటా వసూలు చేయాల్సి వుండగా, అలా చేయకపోవడంతో వడ్డీ అధికంగా వేసి ఇప్పుడు వసూలు చేయడం ప్రజలకు భారంగా మారింది.

ఎసీడీ వసూలు చట్టవిరుద్ధం

: బి సతీష్, అనుపత్రులు, రోగుల కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు,హన్మకొండ

మీటర్ తీసుకున్నప్పుడు ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు. డిపాజిట్ చెల్లిస్తే మీటర్ ఇచ్చి కనెక్షన్ ఇచ్చారు. ప్రతి యూనిట్‌కు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీనికి అదనపు వినియోగ డిపాజిట్ (ఎసిడి) అంటూ వసూలు చేయడం సరికాదు. వినియోగదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కస్టమర్ ఛార్జీలు, సర్వీస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇవేంటో కూడా వినియోగదారులకు తెలియదు. కంపెనీ చట్టం ప్రకారం ఎన్పీడిసిఎల్ ఏర్పడింది. ప్రభుత్వ సబ్సిడీలు ఇచ్చినా, వాటిని వసూలు చేయాల్సిన బాధ్యత సంబంధిత కంపెనీదే. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుండి విద్యుత్ బకాయిలను వసూలు చేయలేకపోవడం ఎన్పీడిసిఎల్ చేతకానితనం. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, ప్రభుత్వానికి ఎంత ? ప్రజలకు ఎంత విద్యుత్ సరఫరా చేస్తున్నారో వివరాలు లేవు. ఆదాయం, వ్యయం, నష్టాలపై పారదర్శకత లేదు. నష్టాలు రావడానికి గల కారణాలను కంపెనీ అధికారులు వివరించలేదు. కంపెనీ లాభ, నష్టాలు, ఇందుకు గల కారణాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

అశ్వరావుపేటలో డివిజన్ ఆఫీసు ఏర్పాటు చేయాలి

: సున్నం నాగమణి, జెడ్పీటీసీ, ముల్కలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం

అశ్వరావుపేటలో డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. విద్యుత్ డివిజన్ కార్యాలయం పాల్వంచలో వుండడంతో రైతులు తమ సమస్యల పరిష్కారానికి 100 కిలోమీటర్లకుపైగా ప్రయాణించాల్సి వస్తుంది. పాల్వంచలోని విద్యుత్ డివిజన్ కార్యాలయాన్ని అశ్వరావుపేటకు మార్చాలి. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ రావడం లేదని, పంటలు ఎండిపోయేట్టున్నాయి.

పంటలకు కరెంటు ఫెన్సింగ్ నేరం

-తన్నీరు రంగారావు, ఛైర్మన్, టీఎస్ఈఆర్సీ

పంటలకు కరెంటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం నేరం. అటువంటి వారిపై చట్టరీత్యా కేసు పెటాల్సి వుంటుంది. ఈ నేరానికి 10 ఏండ్ల జైలుశిక్ష వుంది. ఈ విషయంలో రైతులకు, ప్రజలకు కంపెనీ అధికారులు అవగాహన కల్పించాలి. టిఎస్ఇఆర్సీ రెగ్యులేషన్ 6, 2004 ప్రకారం అదనపు వినియోగ డిపాజిట్ సంవత్సరానికి ఒకసారి వినియోగదారుడు గత ఏడాది వాడుకున్న యూనిట్లకు సరాసరి నెలకు లెక్కించి 2 నెలల డిపాజిట్ ఏసిడిగా వినియోగదారుల బిల్లులో చూపించడం జరుగుతుంది. ఇది పూర్తిగా వినియోగదారుడి డిపాజిట్ వారి సర్వీసుకు కలుపబడుతుంది. దీనికి ముందస్తుగా నోటీసు ఇవ్వాల్సి వుంటుంది.



100 శాతం విద్యుద్దీకరణ

కంపెనీ పరిధిలో గ్రామాలలో, పట్టణాల్లో 100 శాతం విద్యుద్దీకరణ సాధించాం. ఎన్పిడిసిఎల్ సగటు వినియోగం 1210 యూనిట్లు, వినియోగదారులు 64.68 లక్షలున్నారు. 12 లక్షల 77 వేల 168 వ్యవసాయ సర్వీసులున్నాయి. ఎల్‌టి సర్వీసులు 55 లక్షల 87 వేల 517, హెచ్‌టి సర్వీసులు 3 వేల 585మొత్తం 64 లక్షల 68 వేల 270 మంది వినియోగదారులున్నారు.ఉత్తర మండలంలో విద్యుత్ కొనుగోలు పెరిగింది. వ్యవసాయ విద్యుత్ అమ్మకాలు కూడా పెరిగాయి.

- సిఎండి ఎ. గోపాల్‌రావు, ఎన్పిడిసిఎల్



నైపుణ్యాల అభివృద్ధికి టాస్క్ రీజినల్ కేంద్రం

- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ- హన్మకొండ

స్థానిక యువతకు ఉపాధి కల్పనకు, వారిలో నైపుణ్యాల అభివృద్ధికి టాస్క్ సంస్థ కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం హన్మకొండ బస్టాండ్ సమీపంలోని భద్రుక డిగ్రీ కళాశాల ఆవరణలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఐటీ అభివృద్ధి కోసం ఐటీ మంత్రి కేటీఆర్‌ను కలిశామని, ఎన్ఐటీ సమీపంలో రెండు ఎకరాల్లో ఐటీ టవర్స్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. ఇప్పటికే టెక్ మహేంద్రా, సాఫ్ట్ పాత్, జెన్‌పాక్ సంస్థలు వరంగల్‌లో వారి ఐటీ కార్యకలాపాలను ఏర్పాటు చేశాయన్నారు. వచ్చే నెలలో మైండ్ ట్రీ సంస్థ సైతం ఐటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూడా చైర్మన్ సుందర్ రాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో హన్మకొండ నగరానికి ఐటీ కంపెనీలను తీసుకొచ్చి ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే రెండు ఐటీ కంపెనీలు జిల్లాలో వారి కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. జిల్లాకు చెందిన దాదాపు వెయ్యి మందికి ఇప్పటికే ఉపాధి అవకాశాలు కల్పించినట్లు టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హ తెలిపారు. దాస్యం అభ్యర్థన మేరకు ఇప్పటికే హన్మకొండలో టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, నూతనంగా మరో ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా నెలలో 200 నుంచి 300మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సమాచారం కోసం టాస్క్ ప్రాంతీయ కేంద్రం 8886016377లో సంప్రదించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌హెచ్ నెక్స్ట్ సంస్థ ప్రతినిధులు అరవింద్ కుమార్, టాస్క్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రప్రభుత్వం విద్యకు పెద్దపీట

కాజీపేట : ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపించడం జరుగుతుందని చీఫ్ విప్ దాస్యం విజయభాస్కర్ అన్నారు. కాజీపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ బుధవారం పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని అత్యధిక జీపీఏ సాధించాలన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అజీత్ ఖాన్, కార్పొరేటర్ సంకు నర్సింగరావు, జిల్లా డిఇఓ అబ్దుల్ హై, టిఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేష్, దువ్వ కనకరాజు, సిరిల్ లారెన్స్, కష్ణ, రావుల సదానందం, సుంచు కష్ణ, పాఠశాల అధ్యాపక బందం పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గురు మావోయిస్టు మిలీషియా సభ్యులు లొంగుబాటు

నవతెలంగాణఏటూరునాగారం: ఐటీడీఏ

ముగ్గురు మావోయిస్టు మిలీషియా సభ్యులు ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఎదుట బుధవారం లొంగిపోయారు. మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న వీరు పోలీసుల ఎదుట లొంగిపోవడం మావోయిస్టులకు ఎదురు దెబ్బతగిలింది. తరుచూ లొంగబాటు, అరెస్టు జరుగుతుండడంతో మావోలు ఊపిరి పీల్చుకునే పరిస్థితి లేకుండా పోయింది. లొంగిపోయిన వారి వివరాలను ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ ల్లా ఊసూరు బ్లాక్‌కు గొత్తికోయకు చెందిన మాడవి అడమ ఊసూరు బ్లాక్‌కు చెందిన జననాట్య మండలి, చైతన్య నాట్య మండలి, వింగ్ కమాండర్, కస్తూరిపాడు గ్రామంలో పనిచేస్తున్నాడు. అలాగే బీజాపూర్ జిల్లా ఊసూరు బ్లాక్ పూజారి కంకేర్ గ్రామానికి చెందిన సుంకరి నారాయణ మిలీషియా సభ్యుడిగా పనిచేస్తున్నాడు. అలాగే బీజాపూర్ జిల్లా పూజారి కంకేర్ గ్రామానికి చెందిన సుంకరి సుధాకర్ జంగిల్ కమిటీలో పనిచేస్తున్నాడు. నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న అడమ 2012లో అప్పటి చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి శారద నేతత్వంలో జననాట్యమండలి సభ్యులుగా చేరారడు. ఆ తర్వాత జననాట్య మండలికి కమాండర్‌గా పనిచేస్తూ లొంగిపోయాడన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటనకు పటిష్ట బందోబస్తు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లాలో మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్రుల పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి తెలిపారు. రేపు రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్రులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని, ప్రతి కార్యక్రమం వద్ద కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అయా ప్రాంతాల్లో నియమించిన పోలీసు అధికారులు, సిబ్బంది, నిర్దేశిత విధులు, పూర్తిస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నేడు మంత్రులు పర్యటించే ఘనపురం, భూపాలపల్లిలోని ప్రతి ప్రాంతాన్ని బుధవారం ఆయనర పరిశీ లించి, పోలిస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాన్వాయ్, హెలి పాడ్ బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్, బహిరంగ సభ బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు మంజూర్ నగర్ లోని ఇల్లందు క్లబ్ లో మంత్రుల బందోబస్తుకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ప్రజల పార్కింగ్ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఘటనలు జరగకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అదనపు ఎస్పి వి శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు రాములు, రామ్ మోహన్ రెడ్డి, భూపాలపల్లి సీఐ రాజిరెడ్డి, రిజర్వు సీఐ రంజిత్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు సంతోష్, సతీష్ పాల్గొన్నారు.

హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలన

గణపురం : గణపురం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వస్తున్న







బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి. కల్వకుంట్ల తారక రామారావు రాక కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ఏర్పాట్లను బుధవారం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడి, అడిషనల్ కలెక్టర్ దివాకర పరిశీలించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని కార్యాలయ ప్రారంభ ఏర్పాట్లు పరిశీలించారు. అక్కడి నుండి గాంధీనగర్ గ్రామంలో ప్రారంభించనున్న కస్తూర్బా బాలికల హాస్టల్ ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం చెల్పూర్ శివారు సింగరేణి 1000 క్వార్టర్సులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు కేటీఆర్ హైదరాబాదు నుండి నేరుగా మండల కేంద్రానికి హెలిక్యాప్టర్‌లో మండల కేంద్రానికి వస్తాడని అన్నారు. ముందుగా తాహ సిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించి అక్కడి నుండి గాంధీనగర్ గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ప్రారంభిస్తారన్నారు. అనంతరం సింగరేణి క్వార్టర్స్ ప్రారంభిస్తారని తెలిపారు. ఆర్డీవో శ్రీనివాస్. డీపీఓ ఆశాలత, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో అరుంధతి, ఈవోపీఆర్డి హరిచంద్రరెడ్డి, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్. బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నేడు గణపురం మండల కేంద్రానికి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా పరిశీలించారు. ముందుగా హెలిప్యాడ్ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రాంతంలో ఉండాల్సిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ఏర్పాట్లను పరిశీలించి ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాంధీనగర్ గ్రామంలోని బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు.

జయప్రదం చేయాలి : ఎంపీపీ

శాయంపేట : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో గురువారం నిర్వహించనున్న మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధి గ్రామాలలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాల్లో కేటీఆర్ పాల్గొంటున్నారని అన్నారు. అనంతరం అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఉంటుందని, విజయవంతం చేయాలన్నారు.



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు

- భూపాలపల్లికి బైపాస్ రోడ్డు మంజూరు : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికల ముందు తాను ఇచ్చిన హామీలలో భాగంగా ఇప్పటికే అనేక నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, చెప్పిన విధంగానే జిల్లాకు మెడికల్ కాలేజీతోపాటు తాజాగా భూపాలపల్లికి బైపాస్ రోడ్డు మంజూరైందని, దీంతో జిల్లా ప్రజలకు రవాణా సౌకర్యం సులువు అవుతుందని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతితో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్ తర్వాత భూపాలపల్లి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. జిల్లాలో ఇప్పటికే అనేక నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తాజాగా భూపాలపల్లికి బైపాస్ రోడ్డు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని బాంబుల గడ్డ నుండి కాసింపల్లి మీదుగా మోరంచపల్లె వరకు సుమారు 14 కిలోమీటర్ల వ్యవధిలో రూ.29 కోట్ల60లక్షలతో భూమి సేకరణ, రూ.85 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి, ఎంపీపీ లావణ్య సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, జిల్లా నాయకులు కళ్లెపు రఘుపతిరావు, సాంబమూర్తి, స్థానిక కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ రియల్ దందా అరికట్టాలి : జెడ్పీ చైర్మెన్


నవతెలంగాణ - ములుగు



జిల్లా కేంద్రంలోని సమీప ప్రాంతాల్లో అక్రమ రియల్ దందాను అరి కట్టాలని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్‌తో బుధవారం ఆయన సమావేశమయ్యారు. కొంత కాలంగా జిల్లా కేంద్రంలో వ్యవసాయ భూములను నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పటుచేస్తూ సొమ్ము చేసుకుంటున్న రియల్టర్లపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో డిటిసిసి లేఅవుట్ అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన వెంచర్లను తొలగించి వాటికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అమాయక ప్రజలను ఆసరా చేసుకుని ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లను కట్టబెడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులైనా ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగపేట మండల రెవెన్యూ సమస్యల గురించి కూడా చర్చించారు. మంగపేట మండల ప్రజల భూముల యొక్క సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ, పిఎసిఎస్ మంగపేట వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, రాజు యాదవ్, ఊడుగుల శ్రీనివాస్, చిట్టమల్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుంది : రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని, రాబోయే రోజుల్లో పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ఈ తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే ఉన్నాయని, ఇప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చి ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. రెండవసారి నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మొండి చేయి చూపాడని మండిపడ్డాడు. హరితహారంతో పోడు భూములను ధరణితో వ్యవస్థను రద్దు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సోనియాగాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం వస్తే కేసీఆర్ అధికారం చేపట్టినప్పటి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చాడన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీ మారిన నాయకులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనను తరిమికొట్టడానికి ప్రజలంతా ఏకం కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే కార్యక్రమాలపై మేనిఫెస్టో వివరించారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పోయి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం వివిధ పార్టీల నుండి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరగా వారికి కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు,ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

బల్దియా బడ్జెట్ రూ.612.29 కోట్లు

- బల్దియా 2023-2024 ముసాయిదా బడ్జెట్ అంచనాలు ఆమోదం





నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2023-2024కుగాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం పాలక వర్గం ఆమోదించింది. రూ.612.29 కోట్లు అంచనాలతో బడ్జెట్ రూపొందించారు. ఇందులో రూ.213. 63 కోట్లు సాధారణ పన్నుల ద్వారా, రూ.394.16 కోట్లు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. బల్దియాకు పన్నుల ద్వారా ఈ సంవత్సరానికి రూ. 84.60 కోట్లు, బల్దియా భవనముల కిరాయిలు, మ్యుటేషన్, సర్టిఫికెట్ ద్వారా వచ్చే ఆదాయం రూ. 9.77 కోట్లు, సానిటేషన్ విభాగం నుండి ట్రేడ్ లైసెన్స్ ఇతర సానిటేషన్ సేవల నుండి వచ్చే ఆదా యం రూ. 19.31 కోట్లు, టౌన్ ప్లానింగ్ విభాగం నుండి బిల్డింగ్ పర్మిషన్స్, ల్యాండ్ రెగ్యులేషన్ స్కీం, టౌన్ ప్లానింగ్ ఇతరత్రా సేవల నుండి వచ్చే ఆదా యం రూ. 76.58 కోట్లు, ఇంజ నీరింగ్ విభాగం నుండి తాగునీటి సరఫరాపన్ను , ఇతరత్రా సేవలు ఇంజనీరింగ్ సేవలకు రూ. 23.37 కోట్లు మొత్తం మున్సిపల్ ఫండ్ బడ్జెట్ రూ.213.63 కోట్లు ఆదాయం వస్తయని అంచనాతో రూపొందించారు.

బల్దియా వెచ్చించే వ్యయాలు


వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ రూ. 75 కోట్లు, శానిటేషన్ రూ.26. 69 కోట్లు, విద్యుత్ చార్జీలు రూ. 16 కోట్లు అంచనా వ్యయం గా చూపెట్టారు. బల్దియా ఆదాయంలో 10శాతం గ్రీన్ బడ్జెట్ కింద రూ. 21.36 కోట్లు చూపెట్టారు.అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగం 22. 75 కోట్లు, అడ్మినిస్ట్రేషన్ 13.06 కోట్లు, టౌన్ ప్లానింగ్ 12 కోట్లు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ 7 కోట్లు, పార్కులు, క్రీడా మైదానాలు అభివద్ధికి 60 లక్షలు, వద శాలల నిర్మాణానికి 60 లక్షలు, స్ట్రీట్ వెండర్ జోన్లకు 20 లక్షలు, ఓపెన్ జిమ్ లకు రూ.20 లక్షలు అభివద్ధికి ఖర్చు చేయాలని, మిగులు బడ్జెట్ 22.98 కోట్లతో రూపొందించారు. నాన్ ప్లాన్స్ గ్రాంట్స్ 285 కోట్లు, ప్లాన్ గ్రాంట్స్ కింద ఎస్సీ సబ్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్, స్వచ్ఛ భారత్ మిషన్, సీఎంఏ, మైనారిటీ కి రూ.107.5 0 కోట్లు, ఇతర గ్రాంట్స్ రూ. 1.66 కోట్లు, మొత్తం గ్రాంట్స్ నుండి బడ్జెట్ రూ. 394.16 కోట్లు అంచనా ఆదాయంతో రూపొందించారు. గ్రాంట్స్ నుండి వచ్చే బడ్జెట్ లో వ్యయం రూ.394.16 కోట్లు చూపెట్టారు.

విలీన గ్రామాలకు నిధులు

బల్దియా పరిధి 42 గ్రామాలు వరంగల్ మహా నగర పాలక సంస్థలో విలీనమయ్యాయి. విలీన గ్రామాల అభివృద్ధికి రూ.2023-24 ముసాయిదా బల్దియా బడ్జెట్ లో రూ.122.9 కోట్ల ఖర్చు చేయుటకు అంచనా వేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి బస్వరాజు సారయ్య, తూర్పు ఎం ఎల్ ఏ నన్నపనేని నరేందర్, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జీడబ్లుఎంసీ కమిషనర్ ప్రావీణ్య, డీ ప్యూటీ మేయర్ రిజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు పాల్గొన్నారు.

బల్దియా బడ్జెట్ కాగితాలకే పరిమితం


-సింగారం బాబు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు




బల్దియా బడ్జెట్ కాగితాలకే పరిమితమైంది.గత బడ్జెట్ లో సుమారు రూ.81.94 కోట్లు పన్నుల రూపంలో వసూలు చేస్తామని చెప్పి,అందులో సుమారు రూ.27 కోట్లు వసూలు చేయలేక పోయారు. అందులో ఎక్కువ మంది ధన వంతు లు మాత్రం పన్నులు కట్టలేక పోతున్నారు. రెసిడెన్సి కోసమని బిల్డింగ్ పర్మిషన్ తీసుకొని కమర్షియల్ గా వాడుతున్నారు.త ద్వారా బల్దియాకు భారీ గండి పడుతుంది. మున్సిపల్ స్థలాలు కబ్జా అవుతుంది అందులో నిర్మాణాలు చేసి ఆదాయం సమకూర్చుకునే విధంగా చూడాలి.


ఆదాయం గురించి మాట్లాడనీయలే

-చాడ స్వాతి కార్పొరేటర్



బల్దియా ఆదాయం ప్రవేశపెట్టిన తర్వాత ఆదాయం గురించి మాట్లాడనీయలేదు. దాటవేసే ప్రయత్నం చేశారు. ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రి కేసీఆర్ 300 కోట్లు ఇస్తామని చెప్పారు అవి మాటలకే పరిమితమయ్యాయి. బడ్జెట్ పై మాట్లాడుతామంటే కార్పొరేటర్ల గొంతులు నొక్కేసి బడ్జెట్ ను వారికి వారే ఆమోదించుకున్నారు.





అంగన్‌వాడీ కేంద్రాల్లో బౌల్స్ పంపిణీ

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో లింగంపల్లి రాధాబాయి జ్ఞాపకార్థం వారి చిన్న మనవడు అమెరికా నివాసి లింగంపల్లి తానాజీ, భువనేశ్వరి దంపతులు బుధవారం తన స్వగ్రామం సందర్శించారు. నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు తినడానికి అవసరం వచ్చే బౌల్స్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలు, అంగన్వాడి టీచర్లు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు సరిత, లక్ష్మి, సుప్రియ, వాణి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు నిరుపేదలకు వరం : సర్పంచ్

నవతెలంగాణ- శాయంపేట

రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరమని స్థానిక సర్పంచ్ దుంపల శ్రీలత మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకొని ఉచిత కళ్లద్దాలు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ దుర్నాల రాజు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయి కష్ణ, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గిరిజనులకు చేపల వేటలో నైపుణ్యత పరీక్ష

- ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని గిరిజనులు చేపల వేటలో నైపుణ్యత సాధించేందుకు ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి ఆధ్వర్యంలో మూడు రకాల వృత్తి నైపుణ్యత పరీక్షలలో వలలు విసరడం, ఈత కొట్టడం, వల లాగడం లాంటి పరీక్షలు నిర్వహించినట్లు ఏటీడీఏ ఏటూరునాగారం పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తెలిపారు. బుధవారం మండలంలోని నర్సాపురం బోరు, వాడగూడెం గ్రామాల్లో గిరిజన మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. నైపుణ్యత సాధించిన గిరిజన మత్స్యకారులకు ప్రభుత్వం ఉచిత వలలు 75 శాతం రాయితీతో సైకిళ్ళు, మోటార్ సైకిల్సుతో పాటు ప్రమాద భీమా కింద రూ.5 లక్షలు ఇస్తారన్నారు. జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యత శిక్షణతో పాటు సొసైటీలో సభ్యత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడగూడెం మాజీ సర్పంచ్ వాసం బుచ్చయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య సొసైటీ డైరెక్టర్ రవి, మౌనిక, క్రిష్ణ, మత్స్య శాఖ సిబ్బంది, పెసా మోబిలైజెర్స్ మడి శోభన్, జోగ నరేంద్ర పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్ కోసం సేవ చేస్తూనే ఉంటా

- ప్రజా సేవకులు భూక్య దేవ్‌సింగ్

నవతెలంగాణ-ములుగు



విద్యార్థుల భవిష్యత్ కోసం సేవ చేస్తూనే ఉంటానని ప్రజా సేవకులు భూక్య దేవ్‌సింగ్ అన్నారు. బుధవారం ములుగు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియం విద్యార్థులకు ఎంసెట్, నీట్ మెటీరియల్స్ అందించారు. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మాట్లాడుతూ రెండేండ్లుగా ములుగు నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లని పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నానని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సర్కిల్ ఆఫీస్ ముందు ధర్నా

నవతెలంగాణ-మహాదేవపూర్



తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-8) ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ సర్కిల్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. 29 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈ(టెక్నికల్) విజయరాజుకు అందజేశారు.ఎన్పీడీసీఎల్ కంపనీ కార్యనిర్వహణా అధ్యక్షులు నాగుల తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం రావాల్సిన పిఆర్సిసి ఇంతవరకు ఇవ్వక పోవడం దారుణమన్నారు. ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులకు పర్సనల్ పే, బేసిక్‌తో కలిపి మెరుగైన బేసిక్ తో పీఆర్సీ ఇవ్వాలన్నారు. ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులకు1946 ఐడీ యాక్ట్ స్టాండింగ్ ఆర్డర్‌ను రద్దు చేసి ఏపీఎస్ఈబీ సర్వీస్ ఇవ్వాలన్నారు. లేదంటే జేఎల్ఎం, ఎల్డీసీ సబ్ ఇంజినీర్లుగా కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం .విద్యాసాగం, ధనుష్, కుక్క అంజయ్య రవి, రాజయ్య, అజారుద్దీన, జగన్, రాజేందర్ పాల్గొన్నారు.

27న వేలేరు మండలానికి కేటీఆర్ రాక : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఫిబ్రవరి 27న రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వేలేరు మండలానికి రానున్నారు. చిల్పూరు, వేలేరు, ధర్మసాగర్ మండలాల్లోని కరువు పీడిత, ఎత్తైన గ్రామాలకు సాగునీరు అందించడం కోసం రూ.133 కోట్ల అంచనాతో మంజూరైన ఇరిగేషన్ ప్రాజెక్టుకు మంత్రి కేటీఆర్ శం కుస్థాపన చేయనున్నారు. పర్యటన విజయవంతం కోసం రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వరంగల్ - హనుమకొండ లోని తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించి మంత్రి మాట్లాడారు. తీవ్ర కరువుతో కొట్టు మిట్టాడుతున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ, ప్రత్యేకించి వేలేరు, చిల్పూరు, ధర్మసాగర్ మండలాల రైతులకు సాగు నీరు అందించే ప్రాజెక్టు కు సీఎం కెసిఆర్ భగీరథ ప్రయత్నం, మంత్రి కేటీఆర్ చొరవతో నిధులు మంజూరు అయ్యా య న్నారు. శంకుస్థాపన చేయడానికి కేటీఆర్ రావడం హర్షించదగ్గ విషయం అ న్నారు. కేటీఆర్ పర్యటన విజయవంతం కోసం పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు. శంకుస్థాపన ప్రదేశం , బహిరంగ సభ నిర్వహణ , జన సమీకరణ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఆయా విభాగాల వారీగా ఇంచార్జీలను, మండలాల వారీగా ఇంచార్జీలను నియ మించారు.ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య, కుడా చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్, జెడ్ పి చైర్మన్లు సంపత్ రెడ్డి, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేయాలి

ఎమ్మెల్యే గండ్రకు ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-గణపురం



గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి బుధవారం ఉపాధి హామీ ఉద్యోగుల జాక్ కమిటీ చైర్మన్ ఎస్‌కె. జమీర్ పాష, అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోరే కుమార్ స్వామి, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ జిల్లా అధ్యక్షుడు విఠల్ దుబాసి, జాక్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శ్రీనివాస్‌రావు వినతిపత్రం అందించారు. గ్రామీణాభివృద్ధిశాఖలో పనిచేస్తున్న సెర్ప్ సిబ్బందికి అసెంబ్లీలో ఏప్రిల్ నుండి పే స్కేల్ అమలు అవ్వతుందని ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం జరిగిందని అన్నారు. అదే శాఖలో 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న ఉపాధి ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటించలేదన్నారు. ఉపాధి ఉద్యోగులకు కూడా పే స్కేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ భూపాలపల్లికి వస్తున్న సందర్భంగా తమను కేటీఆర్‌ను కలిసేలా అవకాశం కల్పించాలని కోరారు.



గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలి

- డీఎల్పీఓ సుధీర్‌కుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామాభివృద్ధే ధ్యేయంగా పాలక వర్గం, పంచాయతీ సిబ్బంది, ప్రజలతో కలిసి పనిచేయాలని భూపాలపల్లి డివిజన్ పంచాయతీ అధికారి సుధీర్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మల్లారం గ్రామంలో పల్లెప్రగతి, శానిటేషన్,తదితర అభివృద్ధి పనులు పరిశీలించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పల్లెల్లో పారిశుధ్యంపై సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొనె పద్మ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

హనుమకొండ జిల్లా కేంద్రంలోని సుబేదారి పోలిస్ స్టేషన్‌లో బుధవారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ శుకుర్, కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేవీపీఎస్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరీలో అంబేద్కర్ , జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల జీవిత ముఖ్యమైన విశేషాలతో పలు హక్కుల వివరాలు క్రోడీకరించి డైరీని ముద్రించడం సామాజిక దక్పథానికి నిదర్శనమని అన్నారు. కేవీపీఎస్ పోరాటాల్లో భాగస్వాములై సమసమాజ స్థాపనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి సాంబయ్య, మంద సంపత్, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్యం రామ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓ శ్రీనివాస్‌కు ఎంపీడీఓగా అదనపు భాద్యతలు

నవతెలంగాణ-మంగపేట

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా పని చేస్తున్న పి.శ్రీనివాస్‌కు ఎంపీడీఓగా పూర్తి అదనపు భాద్యతలు అప్పగిస్తూ జిల్లా జెడ్పీ సీఈఓ సంకేపల్లి ప్రసూనరాణి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఎంపీడీఓగా పని చేస్తున్న కర్నాటి శ్రీధర్ వ్యక్తిగత అవసరాల కోసం 15 రోజులు సెలవులో వెళ్లినందున మండల పంచాయితీ అధికారి పి శ్రీనివాస్‌కు ఎంపిడిఓగా పూర్తి అదనపు భాద్యతలు ఇచ్చారు. శ్రీనివాస్‌కు పంచాయతీ కార్యదర్శులు, ఎస్ఆర్ఈజీఎస్, కార్యాలయం సిబ్బంది, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



వర్క్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని తస్సార్ కాలనీలో నూతన వర్క్ షెడ్ నిర్మాణం కోసం బుధవారం సర్పంచ్ శ్రీపతిబాపు భూమి పూజ చేశారు. వర్క్ షెడ్ మంజూరు పత్రాన్ని లబ్దిదారుడికి అందజేశారు. అనంతరం వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న సర్పంచ్‌ను సన్మానించారు. వర్క్ షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు సర్పంచ్ తెలిపారు. తెలంగాణలో ఏకైక అతి పెద్ద తస్సార్ వస్త్ర పరిశ్రమకు మహాదేవపూర్ ప్రసిద్ధి చెందిందని అన్నారు. ఇక్కడి వస్త్ర ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందనా్రను. వన్ డిస్ట్రిక్ వన్ ప్లాన్ క్రింద వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి దఫాల వారీగా కార్మికులకు వృత్తి నైపుణ్య శిక్షణ అందివ్వడం, ఫ్యాషన్ డిజైనింగ్,రంగులు,కొత్త వెరైటీలు,గ్లోబల్ మార్కెటింగ్ పై ప్రచారం, అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గొర్రె బాపు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, పంచాయతీ పారిశుధ్యస్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య, శ్రీ షిరిడీ సాయి బాబా దేవస్థాన చైర్మెన్ మెరుగు లక్ష్మణ్, పురోహితులు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని పెద్దంపేట అంబటి పెల్లి అనకాపల్లి గ్రామాలలో బుధవారం గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. 3659 గొర్రెలకు, 819 మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసినట్టు డాక్టర్ మల్లేష్ తెలిపారు పంపిణీ చేసినట్టు డాక్టర్ తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఈ మందులను పశువుల యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

నవతెలంగాణ- శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో మేకలకు, గొర్రెలకు పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం నట్టల నివారణ మందు పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధి గొల్ల కురుమ, యాదవులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందులను గొర్లకు, మేకలకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో రమేష్ బాబు, జేవివో సారంగం, యాదవ సోదరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ రహిత జీవనం అలవాటు చేసుకోవాలి : ఎంపీఓ

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రజలు క్రమంగా తమ నిత్యజీవితంలో ప్లాస్టిక్ రహిత వస్తువులను వినియోగించడం అలవాటు చేసుకోవాలని ఎంపీ చేతన్ రెడ్డి అన్నారు. ఓడీఎఫ్ ప్లస్ లక్ష్యాల సాధన లో భాగంగా ఆత్మకూరు, లింగమడుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సమావేశాల్లోను ఎప్పటికి స్టీల్ ప్లేట్‌లు, టీ గ్లాసులు, జగ్గులు, తాగునీటి గ్లాసులు వాడాలని కోరారు. స్వచ్ఛ భారత్ ప్రతినిధి సంపత్ కుమార్ మాట్లాడుతూ... గ్రామంలో జరిగే శుభకార్యాలలో ప్లేటు లు, గ్లాసులు స్టీల్ వే వాడాలని కోరారు. ప్రతి గ్రామపంచాయతీ లో స్టీల్ సామగ్రి కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు ఎంపీఓ రవి బాబు, ఏపీఓ రవి కుమార్, శ్రీనివాస్, కార్యదర్శుల ఫోరం మండల అధ్యక్షులు మేడ యాదగిరి, నాగయ్యపల్లి కార్యదర్శి రాజేందర్, కార్యదర్శులు రవి కుమార్, బుచ్చిరెడ్డి, సంపూర్ణ, కళ్యాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో బుధవారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలిసింగ్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటిపి చెప్పవద్దని సూచించారు. ఎలాంటి లింకులపై తొందరపడి క్లిక్ చేయొద్దని తెలిపారు. మోసపూరిత సందేశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరికి స్వర్ణ పథకం

నవతెలంగాణ- శాయంపేట



హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర నగరంలోని అథ్లెటిక్స్ స్టేడియంలో ఈనెల 16 నుండి 19 వరకు జరిగిన నాల్గవ జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ -2023 పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున ఎల్ఐసి పరకాల బ్రాంచ్ ఉద్యోగి బలభక్తుల శ్రీహరి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. 110 మీటర్ల హర్డిల్స్ విభాగంలో సిల్వర్ మెడల్(రజత పతకం), 400 మీటర్ల హర్డిల్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. జాతీయస్థాయిలో ప్రతిభ చూపడంతో, ఈ ఏడాది మే నెలలో సౌత్ కొరియా లో జరిగే అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన శ్రీహరిని బుధవారం పరకాల ఎల్ఐసీ కార్యాలయంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కెఎస్ ఇలంగోవన్ సత్కరించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశ కీర్తిని ఇనుమ డింపజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు శ్రీరమ, బి రాజ్‌కుమార్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఏ అరుణ్ మిత్ర, ఆర్ భగవాన్‌కుమార్, వి చాణక్య గుప్తా, సిహెచ్ పాపిరెడ్డి, లియాఫీ పరకాల శాఖ అధ్య క్షులు బూర బాబు, అశోక్‌రావు, యు గేంద్రాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి : కార్పొరేటర్ అభినవ్ భాస్కర్

నవతెలంగాణ- హనుమకొండ

నష్టాల్లో ఉన్న ఆర్టీసీ రక్షణకు ప్రతి ఒక్కరు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని గ్రేటర్ మున్సిపల్ 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి ఆయన తన మిత్రులతో కలిసి ఆర్టీసీ బస్సులో హన్మకొండ అదాలత్ జంక్షన్ నుండి వరంగల్ ఎంజీఎం వరకు ప్రయాణం చేశారు. ఆర్‌టిసి సంస్థ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సొంత వాహనాలు ఉన్న కూడా పట్టణ పరిసర ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తే వాతావరణ కాలుష్యం తగ్గుతుందని దీంతోపాటు ఆర్టీసీ కూడా సహాయం చేసినట్లు అవుతుందని అన్నారు.

పీఆర్ ఏఈపై ఎమ్మెల్యే గండ్ర ఆగ్రహం

నవతెలంగాణ-గణపురం

తహసీల్దార్ కార్యాలయం ఏర్పాట్లలో పనులు సక్రమంగా లేవని పీఆర్ ఏఈ నరేష్‌పై ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాహసిల్దార్ కార్యాలయంను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నూతనంగా నిర్మించిన బిల్డింగ్ నాసిరకంగా ఉందని, కలరింగ్ కూడా సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా నిర్మించిన బిల్డింగ్ ఇలానే ఉంటుందా అన్నారు. మీలాంటి వాళ్లను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో అధికారులు చేసే పనుల్లో చూసి చూడనట్లు ఉండడం సరికాదన్నారు. ఒకరిద్దరిని సస్పెండ్ చేస్తేనే పనులు చురుకుగా సాగుతాయని అన్నారు.

'అడబిడ్డలకు ఆసరగా కల్యాణలక్ష్మీ'

నవాతెలంగాణ-వెంకటాపురం



అడబిడ్డలకు ఆసరాగా కళ్యాణ లక్ష్మీ పథకం ఉంటుందని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని 18 పంచాయతీల్లో 99 కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేసి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు,తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీటీసీ రవి పాల్గొన్నారు.

గొప్ప వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్

- మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆయన అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులుగా, భారతరత్న మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివని అన్నారు..

కళ్యాణలక్ష్మీతో భరోసా : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్

నవతెలంగాణ-మంగపేట



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మీ, షాధీముభారక్ పథకాలతో పేద కుటుంబాలకు భరోసా లభించిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్ అన్నారు. బుధవారం రెవిన్యూ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ వై శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి గోవిందనాయక్, ఏటూరునాగారం డివిజన్ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య జడ్పీ కో ఆప్షన్ మెంబర్ వలియాబీలతో హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అంతకుముంతు తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని మంగపేట, నర్సాపురం బోరు, బుచ్చంపేట, కోమటిపల్లి, కమలాపురం, చెరుపల్లి, మల్లూరు, రాజుపేట గ్రామపంచాయతీలకు చెందిన 37 మంది అర్హులకు కళ్యాణలక్ష్మీ పథకం చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. అందులో 37 దళిత 4 గిరిజన కుటుంబాలకు రూ.37 లక్షల4వేల92 విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జె మల్లేశ్వరరావు, ఆర్ఐ కుమారస్వామి, నంద కిషోర్, సొసైటీ డైరెక్టర్ నర్రా శ్రీధర్, నాయకులు, రెవెన్యూ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయాలను ఆదరించండి

మండల కేంద్రాల్లోని శాఖా గ్రంథాలయాలను ఆదరించి ఉపయోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయంలోని వసతుల గురించి పుస్తక బండాగారం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయానికి ప్రతి రోజు వచ్చే సందర్శకుల వివరాలను రిజిష్టర్ లో పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠకులకు అవసరమైన పుస్తకాలు, గ్రంథాలు, పురాతన పరిశోధనలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో స్వంత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. చిప్ప లక్ష్మీపతి, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్షరాభ్యాస కార్యక్రమం పండగలా నిర్వహించాలి

- ఐసీడీఎస్ సీడీపీఓ మల్లేశ్వరి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో అక్షరాభ్యాస కార్యక్రమాలను పండుగలా నిర్వహించాలని ఐసీడీఎస్ సీడీపీఓ జి మల్లేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని గోవిందరావుపేట-1 అంగన్వాడి సెంటర్లఓ సోలిపురం రియాన్స్ సన్నాఫ్ రాజిరెడ్డి అక్షరాభ్యాస కార్యక్రమం టీచర్ మద్దినేని జయలక్ష్మి ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మల్లీశ్వరి హాజరై మాట్లాడుతూ సామూ హిక అక్షరాభ్యాసాలను అట్టహాసంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను పిల్లలు, తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పులుసు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


నేడు మానుకోట జిల్లా సీపీఎం విస్తృత స్థాయి సమావేశం

రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని రాక

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా సీపీఎం విస్తృతస్థాయి సమావేశం నేడు గురువారం మహబూబాబాద్ లోని పెరుమాళ్ళ జగన్నాథం భవన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజాకంటక విధానాలు, అన్ని వర్గాల ప్రజల సమస్యలు చర్చించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులు నాయకు లు ఉదయం 10 గంటల వరకు హాజరుకావాలని శ్రీనివాస్ సూచించారు.





అనునిత్యం జనపక్షం


నవతెలంగాణ

సమగ్ర తెలంగాణ దినపత్రిక

4

మహబూబాబాద్, జనగామ, వరంగల్

గురువారం 23 ఫిబ్రవరి 2023



కమర్షియల్ షాపులకు వేలంపాట



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని లక్ష్మీపురం నూతన మోడల్ కూరగాయల మార్కెట్‌లో గల వాణిజ్య కమర్షియల్ షాపులకు బుధవారం వేలంపాట నిర్వహించారు. జెడి మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి, డిడిఎం అజ్మీర రాజు, డీఎంవో ప్రసాదరావుల ఆధ్వర్యంలో రిజర్వేషన్ల వారీగా బహిరంగ వేలం పాట నిర్వహించారు. మొత్తం 18 షాపులకు గాను ఎస్సీ-1, ఎస్టీ-1, బిసి-9, ఓసి-7 లకు కేటాయించారు. ఇట్టి వేలంపాటలో ఒక్కో షాపుకు కార్యనిర్వాహక ఇంజనీర్ (మార్కెటింగ్) నిర్ణయించిన నెలవారి అద్దె కంటే ఎక్కువగా బిడ్ పలికింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యుడు పల్లెపాటి శాంతి రతన్ రావు, ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్, అధికారులు తోట చందర్ రావు, జన్ను భాస్కర్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

విప్లవంతోనే సకల సమస్యలు పోతాయి









ఘనంగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ప్రథమ వార్షికోత్సవం

నవతెలంగాణ-దంతాలపల్లి

భారతదేశంలో ప్రజలు తమపై సాగుతున్న అనేక రకాల దోపిడీని రూపుమాపడానికి విప్లవ మే ఏకైక పరిష్కారం అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ నాయకులు సెగ్గం యాకయ్యఅన్నారు.సీపీఐ(ఎంఎల్)ప్రజా పంథా ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ప్రజాపంథా జెండా మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రకరకాల రూపాలలో ప్రజలపై సాగుతున్న దోపిడీ అణిచివేత వివక్షత పోవాలంటే జనతా ప్రజాతంత్ర విప్లవ మార్గంలో పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. పాలకవర్గ పార్టీలు ప్రజల మధ్య చీలిక తీసుకువచ్చి మరింత కాలం అధికారాన్ని స్థిరపరుచుకుంటూ బహుళ జాతి కంపెనీలకు దేశ ప్రజల శ్రమశక్తిని సహజ సంపదలను దోచిపెడుతున్నారని అన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్ అనుకూల చట్టాలతో దేశ ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ సంపదలను దోచిపెడుతూ మరోవైపు మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రజలు ప్రజాస్వామికవాదులు లౌకిక వాదులుపోరాడలన్నారు.బంగారు తెలంగాణ తెస్తానన్న కేసీఆర్ ఎనిమిది సంవత్సరాలలో ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమైనారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని కోటి ఎకరాలకు సాగునీరు అందలేదని, రైతు రుణమాఫీ అమలు కాలేదని, రైతు పంటకు బోనస్ ఇవ్వలేదని నిరుద్యోగ భృతి ఊసే లేదని, కేజీ టు పీజీ ఉచిత విద్య అడ్రస్ లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు ఎరుగొండ ఉప్పలయ్య, శ్రీను కొమురయ్య ప్రవీణ్, బిక్షమ్ వెంకన్న రాజన్నలి తదితరులు పాల్గొన్నారు.

దోపిడి వ్యవస్థ అంతంతో సకల సమస్యలు పోతాయి

తొర్రూరు : భారతదేశంలో ప్రజలు తమపై సాగుతున్న అనేక రకాల దోపిడీని రూపుమాపడానికి వ్యవస్థ మార్పే ఏకైక పరిష్కారం అని సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద ప్రజాపంథా జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ ఎంఎల్ తొర్రూరు సబ్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, శేఖర్, బాలు, చరణ్, వెంకటయ్య, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ ఆవిర్భావ దినోత్సవం...

బయ్యారం : సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ప్రథమ ఆవిర్భావ దినోత్సవాలు బుధవారం మండలంలోని ఇరుసులాపురం, కోటగడ్డ, గంధంపల్లి గ్రామాలలో పార్టీ ప్రథమ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాలను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడారు. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఏర్పడి నేటికీ సంవత్సరం అవుతున్న సందర్భంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలోని గ్రామాలలో జెండాలు ఎగురవేయడం జరిగిందన్నారు. భారత కమ్యూనిస్టు విప్లవ అధ్యాయం ప్రారంభమై 13 ఏండ్ల కాలమైందని శతాబ్ది ఉత్సవాల నిర్వహించుకున్నది. అలానే నక్సల్ బరీ శ్రీకాకుళం ఉద్యమల సాయుధ సంఘర్షణ కాలానికి 50 ఏళ్ల దాటిందన్నారు. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ప్రజా ఉద్యమాలను పటిష్టపరిచి ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం పోరాటాల నిర్వహిస్తుందన్నారు. ఈ క్రమంలోనే ఎందరో అమరవీరులు ఈ జెండా కోసం రక్తతర్పణం చేశారని,వారి ఆశయ సాధన కోసం సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా కార్యకర్తలు విప్లవ ఉద్యమంలో ముందుండాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, మం డల నాయకులు జక్కుల యాకయ్య, నూతక్కి మధుసూదన్ రావు, కస్తాల శ్రీను, కత్తి అశోక్, గండెల సోమయ్య, ఇరుప సుగుణ, ముత్యాల భద్రయ్య, పూజల లచ్చయ్య బత్తుల ధనుంజయ, కాష్మోల వెంకన్న, ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు.

కనీస అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం విఫలం...

పెద్దవంగర : ప్రజల కనీస అవసరాలను తీర్చడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి చింత నవీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటుగా అవుతాపురం గ్రామాల్లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడి వ్యవస్థను ప్రోత్సహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోపిడీ వ్యవస్థను కూల్చడమే ప్రజాపంథా లక్ష్యమన్నారు. పాలక వర్గాలు ప్రజలను అణిచివేతకు గురి చేస్తూ వివక్షతను చూపుతున్నారని విమర్శించారు. దేశ సహజ సంపదను, శ్రమ శక్తిని కార్పొరేట్ శక్తులకు, బహుళ జాతీయ కంపెనీలకు దోచి పెడుతున్నారని మండిపడ్డారు. మరోవైపు మతం, కులం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి, పరిపాలన కొనసాగించడం సిగ్గుచేటు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. ఇంటికో ఉద్యోగం, కోటి ఎకరాలకు సాగునీర్ను, రైతు రుణమాఫీ, రైతు పంటకు బోనస్, నిరుద్యోగ భతి, కేజీ టు పీజీ ఉచిత విద్య వంటి హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సబ్ డివిజన్ నాయకులు గుగులోత్ ఫుల్ సింగ్ నాయక్, సందీప్, అఖిల్, ప్రశాంత్, ఎల్లయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మహబూబాబాద్

త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోత్ సూర్య ప్రకాష్ తెలిపారు. బుధవారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరణ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటాలతో ముందుకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ పోరాటాలే కాదు విద్యార్థులు చదువుల్లోనూ ముందుండాలని కోరుకుంటూ మార్చి 2,3 తేదీలలో మండల పట్టణ, జిల్లాస్థాయి పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ నిర్వహిస్తున్నది. తెలిపారు నూతన సిలబస్ ఆధారంగా రూపొందించబడిన ప్రశ్నాపత్రం వంద మార్కులతో అన్ని సబ్జెక్టులతో కలిపి మల్టిపుల్ ఛాయిస్ రూపంలో ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న విద్యార్థులందరూ టాలెంట్ టెస్ట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాస్థాయి ప్రథమ ద్వితీయ,తృతీయ బహుమతి, అదేవిధంగా అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక కన్సిలేషన్ బహుమతి ఉంటుందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కలిగి ఉండాల అని లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు సింహాద్రి,ఉపేందర్, నితిన్, వినోద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్, తోపుడు బండ్లు పంపిణీ



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని గంధంపల్లి-కొత్తపేట రైతువేదికలో బుధవారం మండల భరాస పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ వారి సహకారంతో అర్హులైన గార్ల, బయ్యారం మండలంలోని నిరుపేదలకు 6 కుట్టుమిషన్లు, 20 తోపుడు బండ్లు, 1ఒక గ్రైండర్ ను ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడారు. చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల అభివృద్ధి కోసం వారికి ఉపయోగపడే వస్తువులను అందజేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇలాంటి సహాయ సహకారాలు అందిస్తూ నిరుపేదల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డీవీ, సర్పంచ్ ఇర్పా మమత, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు రావూరి శరత్ బాబు, పరుచూరి వెంకటేశ్వరరావు, చేతన ఫౌండర్ వెనిగళ్ళ రవికుమార్-రేణుక, అధ్యక్షులు వెనిగళ్ళ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, సెక్రటరీ రంగారావు, సభ్యులు దొండా సీతారామయ్య, నవీన్, రషర్, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 23, 24 తేదీలలో మండల పరిధిలోని గంధంపల్లి, బయ్యారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రి, హైదరాబాద్, రోటరీ క్లబ్, బంజారా హిల్స్, హైదరాబాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ క్యాంప్ నందు 14 మంది స్పెషలిస్ట్ వైద్య బృందంతో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, మౌత్ క్యాన్సర్ మొదలగు వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులకు అత్యాధునిక లాబొరేటరీస్ సౌకర్యంతో టెస్టులు నిర్వహిస్తున్నందున గంధంపల్లి ఆసుపత్రి పరిధిలో సంబంధిత వ్యాధులు కలిగిన ప్రజలు 23న బయ్యారం పరిధిలోని ప్రజలు బయ్యారం ఆసుపత్రిలో 24 న జరుగు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల క్యాంప్‌ను సద్వినియోగం చేసుకొని టెస్టులు చేయించుకోవాల్సిందిగా మండల ప్రజలను కోరారు.

ఎస్సారెస్పీ కాలువ ద్వారా వట్టివాగులోకి నీరు విడుదల చేయాలి

అఖిలపక్ష పార్టీల డిమాండ్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని వట్టి వాగుకు ఇరువైపులా వేసిన పంటలను కాపాడడానికి ఎస్సారెస్పీ జలాలను వట్టి వాగులోకి విడుదల చేయకపోవడం మూలంగా రైతులకు జరుగుతున్న నష్టంను అఖిలపక్ష పార్టీలు కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ(యు) పార్టీలు బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి పీసీసీ సభ్యులు గుగులోత్ దసురు నాయక్, సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకుబ్ రెడ్డి, ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, ఏఐకెఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చ నాయక్‌లు మాట్లాడుతూ వేలాది రూపాయలు వెచ్చించి వరి నాట్లు వేసినారని ఇప్పుడు నీరు లేకఎండిపోవుచున్నాయని రైతులు అప్పుల ఊబిలోకి వెళ్లే పరిస్థితిలో ఉందని, ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి తక్షణమే వట్టివాగులోకి ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలన్నారు. గత నెల5 న ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఆందోళన నిర్వహించామని, అప్పటినుండి ఇప్పటివరకు అట్టి నీటిని వాగులోకి విడుదల చేయకపోవడం మూలంగా దశల వారి పోరాటంలో భాగంగా ఆందోళనలు చేపడుతున్నామని, దీనిని ఉధృతం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూకల వెంకటేశ్వర్లు, తాండ వెంకటేశ్వర్లు, గంధసిరి వెంకన్న, చిర్ర వీరస్వామి, రైతులు అల్లి రవి, అంకిరెడ్డి వీరయ్య పోలు దాసు సురేందర్, శాగంటి సూరయ్య, అల్లి కట్టయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందవచ్చు అని బీఆర్ఎస్ మండల నాయకులు మూల మురళీధర్ రెడ్డి, ఇంచార్జ్ ఏవో మనోహర్ అన్నారు. బుధవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విడుదల చేసిన క్యాలెండర్‌ను రైతుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పద్ధతి, మెలకువలతో వ్యవసాయం చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంకుశవాలి, రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్, శంకర్, అధ్యక్షులు ఐలయ్య, నాయకులు గంగన్న, శ్యామ్, వెంకన్న, రైతులు కృష్ణ, శ్రీశైలం, వెంకటరెడ్డి, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.



పేద కుటుంబాలకు సేవకుడిగా సమ్మిగౌడ్

సమ్మిగౌడ్ సేవలు అభినందనీయం-వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, వ్యవసాయ అధికారి వెంకన్న



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రజా సేవ చేయాలంటే ఎటువంటి పదవులు అవసరం లేదని, రాజకీయ పదవులు లేకున్నా గాని పేద వాడి కుటుంబాలకు సేవకుడిగా బీఆర్ఎస్ మండల నాయకులు, గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ నిలుస్తున్నాడని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు అన్నారు.సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలోని అమీనపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ప్రజాప్రతినిధులు ఎస్.ఐ రమేష్ బాబు,వ్యవసాయ మండల అధికారి వెంకన్న సమక్షంలో తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం పేద మహిళ కుటుంబాలైన కేసముద్రం విలేజీకి చెందిన మహ్మద్ అబేదా, అమీనపురం గ్రామానికి చెందిన బంటు అమీదలకు కుట్టు మిషన్‌లను సమ్మిగౌడ్ ఫౌండేషన్ సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రమేష్ బాబు మాట్లాడుతూ మహిళలకు అందజేసిన కుట్టు మిషన్ వారి కుటుంబ పోషణకు ఉపయోగకరంగా ఉంటుందని సమ్మిగౌడ్‌ను అభినందిస్తూ భవిష్యత్‌లో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. మతాలకతీతంగా సమ్మిగౌడ్ సేవలు అభినందనీయం అని వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి అన్నారు. హాజరైన వ్యవసాయ మండల అధికారి వెంకన్న మాట్లాడుతూ సమ్మిగౌడ్ తనదైన శైలిలో పేద ప్రజల గుండెల్లో నిలిచి పోయే కార్యక్రమాలు చేస్తున్నారని అభివర్ణించారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సమ్మిగౌడ్ మాట్లాడుతూ పేద వారికి,అత్యవసర సమయాల్లో ఆపద ఎదురైన వారికి నిరంతరం సేవ చేయాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన సంస్థ అని,ఏ ఆపద వచ్చిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మోడెం రవీందర్ గౌడ్, కెజికేఎస్ జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి-శివ కుమార్, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు నలమాస సాయి,గోపా జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్,సర్పంచ్‌లు గందసిరి స్వరూప సోమన్న, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కదర ప్రకాష్, వేం సంపత్ రెడ్డి, నీలం యాకయ్య, సమ్మిరెడ్డి, కొమ్ము రాహుల్, గుగులోత్ శంకర్, అనసూర్య, శివారపు శ్రీధర్, సామల నరసయ్య, కోమల, రజిత, ఎల్ల గౌడ్, దాసు, రాజా, గొట్టం లక్ష్మీనారాయణ, గొట్టం సుభాష్, ఎర్రంశెట్టి అశోక్, కముటం స్వామి, సంకేపల్లి శ్రీనివాస్,బండారి గోపి, రడం శ్రీనివాస్, గాజగోని వీరన్న, కొలిపాక బాబు, బానోతు శంకర్ నాయక్, మోడం రాజు, పెదగాని వెంకన్న, మంద సాయి బాబా, గుణగంటి అశోక్, బండారు నరేష్, సుధాకర్, శాగంటి రాము, రాజేష్, జావీద్, బిక్షపతి, మాన్ సింగ్,లింగాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో అభివృద్ధి శూన్యం : కాంగ్రెస్



నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి మండలం 2016లో నూతనంగా మండలగా ఏర్పడినకానీ.. నేటికీ అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బట్టు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9 ఏళ్ల గడిచిన నూతన మండలాలుగా ఏర్పడిన మండలాలకు ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. రోజురోజుకు కేంద్రంలో రాష్ట్రంలో దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. నూతన మండలాలుగా ఏర్పడిన మండలాల్లో అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్న ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై ఆయన మండిపడ్డారు. రైతుల సబ్సిడీలు ఎత్తివేసి రైతు వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసమే ఉందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ రంగ సంస్థలుగా చేస్తూ కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్ పాలనకు కాంగ్రెస్ కార్యకర్తలు చరమగీతం పాడాలన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కుమ్మక్కై రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సాధు లింగారెడ్డి, డీ.రాజశేఖర్, దాట్ల ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, రామ్ రెడ్డి, కే.మహేం దర్, జానీ పాషా, సంపత్ కుమార్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మనఊరు-మనబడి సమీక్ష సమావేశం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని మన ఊరు-మనబడి పథకం కింద ఎంపిక కాబడిన 17 పాఠశాలలకు చెందిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి అని మండల ప్రత్యేక అధికారి సంజీవ రెడ్డి, ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్‌లు సూచించారు. మండల కేంద్రంలోని మదర్ థెరిస్సా మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం మన ఊరు - మన బడి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, విద్య కమిటీ చైర్మన్‌లు, హెడ్మాస్టర్లు, పంచాయతీ సెక్రెటరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల వారీగా ఇంకా పూర్తికాని పనుల విషయమై సంబంధిత సర్పంచ్‌లను సెక్రటరీలను హెడ్మాస్టర్లను మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరెడ్డి, ఎంపీడీఓ సంతోష్ కుమార్ వివరణలు అడిగారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పూర్తయిన పనులకు పేమెంట్ త్వరగా ఇప్పెంచే బాధ్యత తమదే అని, సర్పంచులు ఎటువంటి అపోహలు లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

మన ఊరు-మనబడికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడంలో అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సకాలంలో పనులు పూర్తి కాకపోతే చర్యలు తప్పవని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మండల నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్, ఈజీఎస్ ఏపిఓ సుశీల్ కుమార్, ఏఈ కష్టేకర్, మన ఊరు మనబడికి చెందిన 17 గ్రామాల సర్పంచ్‌లు, విద్యాకమిటి చైర్మన్‌లు, హెడ్మాస్టర్‌లు, పంచాయితీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని గాయత్రి కృషి విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ మోడం రవీందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు మోడం శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు వారి యొక్క ఉజ్వల భవిష్యత్తుకు దోహదం చేస్తాయని, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చునని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి ఎంతో క్రమశిక్షణతో మెదులుకొని వారి యొక్క జీవితానికి మంచి బాటలు వేసుకోవాలని విద్యార్థులకు వారు తెలియజేశారు.ఏదీ తనంతటతాను నీదగ్గరకు రాదు శోధించి సాధించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా భానోత్ సాయికిరణ్, ఎంఈఓగా లకావత్ అమృత, జగదీష్ ఉపాధ్యాయులుగా ధరావత్ గాంధీ, సునావత్ శరత్ అకిల్, ఆంగోత్ శశిధర్, మోక్షిత్, పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండలంలోని కూనూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు చక్కటి వేషధారణతో ఉపాధ్యాయులుగా తయారై ఒకటి నుండి ఐదు తరగతులకు వివిధ సబ్జెక్టులఉపాధ్యాయులుగా, పాఠశాల పరిపాలన విభాగములలో అవసరమగు అటెండర్ నుండి మండల విద్యాధికారిగా పిల్లలు బాధ్యతలు నిర్వహించారు. ఎంఈఓ ఐదవ తరగతి విద్యార్థి అలుగోజు చరణ్, హెచ్ఎంగానీలు బాధ్యతలుగా నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల నోడల్ ఆఫీసర్ ఎండి.పర్వేజ్, ఎంపీటీసీ సంధ్య శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ మద్ది రాజు, పాఠశాల దాతలు, మచ్చ భాస్కర్ రెడ్డి, గ్రామ పెద్దలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సురేందర్ రెడ్డి, సురేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వదించిన ఎంపీపీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ ఎంపీటీసీ భూక్యా భాస్కర్ సోదరుడు,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా రవి కూతురు వివాహం సంగెం మండలంలోని ఆశాలపల్లి సమీపంలోని కూచన గార్డెన్‌లో బుధవారం జరిగింది. పర్వతగిరి ఎంపీపీ కమల హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, సర్పంచ్‌లు బానోత్ వెంకన్న నాయక్, ఇస్లావత్ రమేష్ నాయక్, నేతావత్ ఈర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు పట్టాపురం వెంకట్ రాజు మామ కక్కెర్ల కుమారస్వామి అనారోగ్యముతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరిమిళ్ళ దుర్గారావు,వార్డు సభ్యులు సారంగం, బిఆర్ఎస్ నాయకులు బైరి మహేష్, జుట్టుకొండ చిన్న నర్సయ్య,శిరంశెట్టి హరికృష్ణ, ఆమడగాని రమేష్, అశోక్, రాకేష్, యాకుబ్ పాషా, సాంబరాజు, కొండా రాజు, రవి, జుట్టుకొండ రాజు, వడ్డే దుర్గయ్య, అలుగునూరి రాజు, చింతకాయల రమేష్, కుమారస్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.



బంజారాల అభివృద్ధికి అన్ని విధాల కృషి

తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

బంజారాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను బుధవారం యాకూబ్‌పురలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నరేందర్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణం అన్నారు. దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమన్నారు. అహింస మార్గాన్ని ఎంచుకొని జీవహింస చేయకూడదని, మంచి మార్గంలో నడవాలని సేవాలాల్ బోధించారని అన్నారు. యాకుబ్ పురాలోని గురుకుల పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించామని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనఊరు-మనబడిలో నిధులు కేటాయించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్



నవతెలంగాణ-కాశీబుగ్గ

ఖిలా వరంగల్ మండలంలోని కుషమహల్ దగ్గర ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు మనఊరు-మనబడి కార్యక్రమంలో నిధులు కేటాయించక విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ అన్నారు. ఖిలావరంగల్ మండలం కుషమహల్ పక్కనున్న ప్రభుత్వ పాఠశాలను ఎస్ఎఫ్ఐ బృందంతో కలిసి బుధవారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనఊరు-మనబడి కార్యక్రమంలోభాగంగా మొదటి, రెండవ విడుతలో కూడా ఈ స్కూలును ఎంపిక చేయకపోవడం విడ్డూరం అని అన్నారు. ఈ యొక్క పాఠశాలలో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితి ఏర్పడిందనీ ముఖ్యంగా టాయిలెట్స్, స్కావెంజర్స్ లేక స్కూల్ ఆవరణమంతా చెత్తాచెదారంతో నిండి ఉన్నదని, విద్యార్థులు కూర్చోవడానికి కనీసం రేకుల షెడ్డు లేక చెట్ల కింద కూర్చునే పరిస్థితి ఉందని, తక్షణమే మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఎంపిక చేసి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ సాయి, మనహోత్ర, సాబీర్, రాజు, తరుణి, శ్రీజ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




గాడేపల్లిలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని గాడేపల్లిలో బుధవారం పిన్ కేర్ స్మార్ట్ ఫైనాన్స్ బ్యాంక్ సహకారంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ 17వ డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్ మాట్లాడుతూ గాడేపల్లి లాంటి గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన పిన్ కేర్ బ్యాంకు ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు తమకు వీలున్నంతవరకు సమాజానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పసునూరి భాస్కర్, బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి పసునూరి వీరస్వామి, డాక్టర్ విజయ్ కుమార్, మహేష్, సచిన్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్, జనగామ, వరంగల్
గురువారం 23 ఫిబ్రవరి 2023


సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఈజీఎస్ నిధులు పది లక్షల రూపాయలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎంపీపీ ఉమా మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వల్లాద్రి మల్లారెడ్డి, సర్పంచ్ అల్లం కృష్ణ, ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్న, ఉపసర్పంచ్ చామకూరి సత్యమ్మ వెంకన్న, వార్డు సభ్యులు చిల్ల సునీత, దుబ్బాకుల రామస్వామి, చామకూరి వెంకన్న, వీరస్వామి, శివ, రాచకొండ రామ్మూర్తి, అవిలయ్య, సంతోష్, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-జనగామ డెస్క్

తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను, తెలంగాణ రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డిలను బుధవారం మండల బీఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసిశారు. కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, దిశ జిల్లా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, నాగేందర్, మధు, రాజు, రామచంద్ర్, రవి తదితరులు ఉన్నారు.



అంతర్గత రోడ్ల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి - సర్పంచ్ జ్యోతి

నవతెలంగాణ-గార్ల

గ్రామాలలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ధ్యేయం అని ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్, సర్పంచ్ నూనావత్ జ్యోతిలు అన్నారు. మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు బుధవారం శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ స్థానిక సంస్థలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. పంచాయతీలలో నర్సరీలు, క్రీడా మైదానాలు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు నిర్మించి పల్లె గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందుల సహకారంతో గ్రామ పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్ జ్యోతి కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిహెచ్.ఎల్లయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు భూక్య మోతీలాల్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు ఎన్.నరసింహ,వీరారెడ్డి, డి.రామారావు, వి.వెంకటేశ్వర్లు, బి.లక్ష్మారెడ్డి, మీగడ శ్రీనివాస్, యం.నాగమణి, పి.శ్రీనివాస్, నారాయణ రెడ్డి, జి.సీతారాం, జి.హరికిషన్, బి.బిచ్చు, పంచాయతీ కార్యదర్శి లలిత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్‌తో అంగన్‌వాడీ అయా మృతి



నవతెలంగాణ-గార్ల

మండలంలోని చిన్నకిష్టపురం పంచాయతీ పరిధిలోని సర్వాన్ తండాలో అంగన్ వాడీ ఆయాగా పనిచేస్తున్న బోడ శాంతి (54) బ్రెయిన్ స్ట్రోక్‌తో బుధవారం మృతి చెందారు. పేద గిరిజన కుటుంబానికి చెందిన శాంతి దశాబ్దాల కాలంగా చాలీ చాలని వేతనాలతో అంగన్ వాడీ అయాగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. శాంతి మృత దేహనికి సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, అంగన్ వాడీ జిల్లా నాయకులు నీలా దేవి, నాయకులు సిహెచ్ మౌనిక లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతి చెందిన అయా కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. శాంతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

పంచాయతీ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గార్ల

గ్రామపంచాయతీ కార్మికుడిగా అక్కి సైదులు చేసిన కృషి మరువలేనిదని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన అక్కి సైదులు గ్రామపంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బుధవారం దశదిన కర్మలకు హాజరై వారి కుటుంబానికి 5 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందించారు.ముందుగా సైదులు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సైదులు కుటుంబానికి పంచాయతీ పాలకవర్గం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.నివాళులు అర్పించిన వారిలో ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, పంచాయతీ కార్యదర్శులు కె.కుమారస్వామి, బి.వెంకటేష్, సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, నాయకులు కాగితపు ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

అదనపు కలెక్టర్‌ను సన్మానించిన టీఎన్జీవోస్ నాయకులు



నవతెలంగాణ-మట్టేవాడ

ఐఏఎస్‌గా పదోన్నతి పొందిన వరంగల్ జిల్లా ఆదరనపు కలెక్టర్ కోట శ్రీవాత్సవాను టిఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు గజ్జల రామకిషన్ ఆధ్వర్యంలో బుదవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామ్ కిషన్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా శ్రీవత్సవ సేవలు అపూర్వమని ఇప్పుడు ఐఏఎస్‌గా ప్రజలకు మరింత సేవలు అందించేందుకు కలెక్టర్ హోదా కలగడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు జగదీశ్వర్, మురళీధర్ రెడ్డి,గద్దల రాజు, రామకృష్ణ, ఇంద్రసేనారెడ్డి, జిల్లా నాయకులు నాగేశ్వరరావు, బుచ్చయ్య, జిల్లా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేష్, విద్యాశాఖ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, నాగరాజు ఎంజీఎం యూనిట్ కార్యదర్శి రవీందర్, భాను ప్రకాష్, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పశుసంపద సంరక్షణకు ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



నవతెలంగాణ-జనగామ డెస్క్

జిల్లాలో పశుసంపద సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. బుధవారం లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు త్రాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పశుసంపదకు పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి కృషి చేస్తుందని అన్నారు, పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎండాకాలంలో మూగజీవాలు రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నట్టల నివారణ మందు పంపిణీ వలన పశు సంపద అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ నెల 22 నుండి 28 వరకు జిల్లాలో (24) టీంలతో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు త్రాగించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని గొర్రె, మేకల కాపరులు పాడి పరిశ్రమ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.లక్ష్మీమనోహర్, డాక్టర్ నరసయ్య, అనిత, భగవాన్ రెడ్డి భూపాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బెల్లం అమ్మినా కొన్నా ఉపేక్షించేది లేదు

వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు



నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ నిషేధిత నల్ల బెల్లం, పటిక, గుడుంబా వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని వరంగల్ డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ జి.అంజన్ రావు అన్నారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లాలో నల్ల బెల్లం, పటిక, గుడుంబా, నాటుసారా అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు దాడులు చేసిన క్రమంలో భారీగా పట్టుబడుతుందని తెలిపారు. వీటిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. నేటి నుండి 45 రోజులపాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అందుకు గాను తొర్రూరు, నెల్లికుదురు దంతాలపల్లి, నర్సింలపేట, మరిపెడ, జనగామ, పెద్ద వంగర మండలానికి ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందంలో ఒక ఎస్సై, నలుగురు కానిస్టేబుల్‌లు ఉంటారన్నారు. వీరు ఈ నలభై ఐదు రోజులపాటు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పిస్తూ వారి సహకారంతో గ్రామాల్లో విస్తృత దాడులు నిర్వహిస్తారని తెలిపారు. తాజా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ కేసులో నిందితులైన వారి పై పీడీ యాక్ట్‌తో పాటు రెండు లక్షల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. స్థానిక సివిల్ పోలీసుల సహకారం కూడా తీసుకుంటామన్నారు. గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి సరుకులు ఎవరు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేంద్రరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సీఐ ఏ శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బల్దియా బడ్జెట్ నగర అభివృద్ధికి దిక్సూచి

బల్దియామేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

బల్దియా బడ్జెట్ నగర అభివృద్ధికి దిక్సూచిక అని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2023-24 సంవత్సరానికిగాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం పాలక వర్గం ఆమోదించిందిన అనంతరం బల్దియా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ 612.29 అంచనా బడ్జెట్లో రూ.213 కోట్ల 63 లక్షలు సాధారణ పన్నుల ద్వారా రూ.394 కోట్ల 16 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. ప్రజలపై పన్నుల భారం లేకుండా తొలిసారిగా పాలకవర్గ బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నామని, మంత్రి, ఎంఎల్‌సిలు, ఎంఎల్ఏలు, కార్పొరేటర్ల సహకారంతో తక్కువ సమయంలోనే గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని,అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ మహానగర పాలకవర్గం కొలువుదీరిన తర్వాత రెండవసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని, నగర ప్రజలకు ఎలాంటి పన్నుల భారం లేకుండా ఈ ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరం అంచనాలు-వ్యయాలు సిద్ధం చేయడం జరిగింది. బల్దియా బడ్జెట్‌లో వాస్తవాలకు దగ్గరగా ఉండేందుకు కొన్ని సవరణలు చేయడం జరిగింది. ఈబడ్జెట్ డివిజన్ల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కె.టి.రామారావుల దిశా నిర్దేశానుసారం వరంగల్ నగర అభివృద్ధికి దీర్ఘకాలికమైన ప్రణాళికలు రచించడం జరిగిందని అన్నారు.

అనంతరం వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మహానగరంలో మంచి నీటిసరఫరా, అభివృద్ధి పనులపై సమీక్షించిన నేపధ్యంలో ఆయా పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్నదని బడ్జెట్ కేటాయింపులపై కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఎంఎల్సి బస్వరాజు సారయ్య, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , జిడబ్లుఎంసి కమిషనర్ ప్రావీణ్య, డిప్యుటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్, తదితరులు పాల్గొన్నారు.



లైంగిక వేధింపులు అరికట్టాలి

సింగారం బాబు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో అనస్తీసియా విభాగం పీజీ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని,డాక్టర్ ప్రీతి లైంగికంగా వేధించి, ఆత్మహత్యకు కారకులైన వారి పైన, సంబంధిత అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలనీ సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ కేఎంసి వైద్య కళాశాలలో లైంగిక వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడి, ప్రాణాపాయ స్థితిలో ఎంజీఎంలో చికిత్స పొందుతున్న డాక్టర్ ధరావత్‌ప్రీతి పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించడం వరకు వచ్చిందని, ఈ ఘాతుకాలకు ప్రధాన కారకుడైన సాటి వైద్య విద్యార్థి సహిఫ్ సోయల్ ను వెంటనే అరెస్టు చేసి కఠినంగాశిక్షించాలని, ఒక బాధ్యతాయుతమైన వైద్యకళాశాలలో ఇంతటి అఘాయిత్యాలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు వాటిని చూసి చూడనట్లుగా అరికట్టడంలో నిర్లక్ష్యం వహించిన కేఎంసీ అధికారులను విధులనుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్, సీఐటీయూ జిల్లా నాయకులు ఎండి మహబూబ్ పాషా, సుంకరపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన పనుల పరిశీలన



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్ర ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన పనులను బుధవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మండల నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహావిష్కరణకు సంబంధించిన పనులు నాణ్యతగా పటిష్టంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి మాజీ ఏఎంసి డైరెక్టర్ జోగు సోమనర్సయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు,మండల సీనియర్ నాయకులు భాషిపాక అబ్బయ్య,జెరిపోతుల సాయిలు బీఆర్ఎస్ దళిత కమిటీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి,గ్రామ పార్టీ కార్యదర్శి జోగు ఐలుమల్లు, మాజీ సర్పంచ్ భీముడు, పాత్రికేయులు భాష్పాక ఎల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడమటింటి నరసింహ,నాయకులు చింత సోమనర్సయ్య, జోగు ఐలయ్య కారు పోతుల యాదగిరి, జోగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ విప్లవం రాబోతుంది

నవతెలంగాణ-జనగామ డెస్క్

తెలంగాణలోబహుజన సమాజ్ పార్టీ విప్లవం రాబోతుందని రాజ్యసభ ఎంపీ, ఏడు రాష్ట్రాల ఇంచార్జీ రాంజీ గౌతమ్ అన్నారు. బుధవారం నియోజకవర్గకేంద్రంలో జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యంగా నాయకత్వం బలంగా పనిచేస్తుందని, ఇంకా కష్టపడి పని చేయాలని సూచించారు. బీఎస్పీతోనే రాష్ట్రం, దేశంలో రాజ్యాంగం రక్షించబడుతుందని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోనూ ప్రభుత్వం వహిస్తున్న తీరు ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో 3 రోజుల పాటు నిర్వహిస్తున్న వేణుగోపాల స్వామి గుడి, శివాలయం పున:ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ వచ్చాకే దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందని, యాదాద్రి మహిమాన్విత క్షేత్రంగా మారిందని, ఇదే తరహాలో పాలకుర్తి నియోజకవర్గంలోని దేవాలయాలను కూడా పునరుద్ధరిస్తూ, పూర్వ వైభవాన్ని తెస్తున్నాం అన్నారు. నియోజకవర్గ దేవాలయాలను ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నాము అని తెలిపారు. సీఎం కెసిఆర్ అధ్వర్యంలో దేవాలయాలకు మరింత పేరు ప్రతిష్ఠలు వచ్చే విధంగా పని చేస్తున్నామని, ఈ దేవాలయాలకు కూడా మంచి గుర్తింపు వచ్చే విధంగా చేసి భక్తి ప్రపత్తులు పెరిగి, ప్రజల్లో సాత్విక లక్షణాలు పెంపొందాల్సిన అవసరం ఉందన్నారు. భక్తి భావంతో సమాజంలో శాంతిని నెలకొల్పవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాత కోడూరు నరసింహారెడ్డి, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాదరావు, రామసాయం కిషోర్ రెడ్డి స్థానిక సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి, ఎంపీటీసీ కుంభం సుకన్య మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల పట్ల జాగ్రత్త వహించండి

సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్



నవతెలంగాణ-బయ్యారం

హైదరాబాద్ కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందేనని, కుక్కల బారి నుండి పెద్దవారు చిన్న పిల్లలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలానికి చెందిన గంగాధర్ కుమారుడు అయిదు సంవత్సరాల ప్రదీప్ అనే చిన్నారి కుక్కల దాడిలో చనిపోయాడని, ఇందల్వాయికి చెందిన గంగాధర్ హైదరాబాదులోని ఓ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్నాడని, ఆదివారం తాను పనిచేసే ప్రాంతానికి కొడుకును తీసుకువెళ్లాడని, ఈ క్రమంలో ఆ ప్రాంతంలో ఉన్న కుక్కలు ఆ బాలుడు పై ఒక్కసారిగా దాడి చేశాయని, ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందడం చాలా బాధించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీని పై స్పందించి విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలను అదుపు చేయాలని, ఈ కుక్కల వల్ల బయటికి వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారని, ఏ వీధిలో చూసిన కుక్కల అలజడి ఉన్నదని, ఆయా గ్రామ పంచాయతీల సిబ్బందులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో తీసుకువచ్చి కుక్కలన్నింటినీ చంపించడమా, వేరే ఏదైనా మార్గమో ఆలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, చిరంజీవి నాయక్, లక్ష్మా నాయక్, రఘు నాయక్, బానోతు మంగీలాల్ నాయక్, చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తరలిరావాలి



బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పడమటి తండా, బావోజీ తండాలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ మహారాజ్, మేరమ్మ యాడి దేవాలయానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ 3000 పైగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశాడని పేర్కొన్నారు. గిరిజన రిజర్వేషన్లు పెంచిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందన్నారు. రూపాయలు రెండు కోట్లతో సంత్ సేవాలాల్ ఆలయాన్ని, కోటి రూపాయలతో జయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం గతంలో ఎన్నటి లేని విధంగా ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రజలు సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, మండల నాయకులు బానోత్ వెంకన్న, శ్రీరాం సుధీర్, సర్పంచ్లు ధరవత్ రాజేందర్, బానోత్ జమున గోపాల్, ఎంపీటీసీ బానోత్ విజయ సోమన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు ధరవత్ బుజ్జమ్మ, బానోత్ శ్రీనివాస్, జాటోత్ రవీందర్, భూక్యా అంజయ్య, జాటోత్ సీతారాం, జాటోత్ శంకర్, జాటోత్ వెంకన్న పాల్గొన్నారు.



శ్రీనిధి, సెర్ప్ బ్యాంకు లింకేజీ లక్ష్యాలు పూర్తి చేయాలి

సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్వహించే సోషల్ ఆడిట్‌ను పూర్తిగా పారదర్శంగా నిర్వహించాలని, శ్రీనిధి, సెర్ప్ బ్యాంకు లింకేజీ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఎన్‌పిఎ లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానియా మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్‌ను నిర్వహించాలని, ఏదైనా పెండింగ్ అంశాలు ఉంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్రీనిధి, సెర్ప్ బ్యాంకు లింకేజీ లక్ష్యాలను పూర్తి చేయాలని, నాన్ పేమెంట్ కేసులుంటే చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో మహిళా సంఘాలు, గ్రామీణ అభివృద్ధి సంస్థ, సెర్ప్ సిబ్బంది మొండి బకాయిలపై శ్రద్ధ వహించి రుణాలు వసూలు చేసి లక్ష్యాలు చేరుకోవాలని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పాల్గొన్నారు. సోషల్ ఆడిట్‌లో ఎలాంటి పెండింగ్ అంశాలు లేకుండా చర్యలు తీసుకుంటామని, గ్రామీణాభివృద్ధి ద్వారా మంజూరుచేసిన బ్యాంకు లింకేజీ రుణాలను ఎన్‌పిఎ లేకుండా వసూలు చేసి లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటామని ప్రత్యేక కార్యదర్శికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి రాంరెడ్డి, ఎపిడి నూరొద్దీన్, శ్రీనిధి ఆర్ఎం పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని జంగాల బజార్ కమిటీ హాల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. 7,8 వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ ఎనమనేని శ్రీనివాసరావు, వార్డ్ కౌన్సిలర్ గజానంద్, పూలమ్మ, సిబ్బంది ఆశలు, ఆర్పీలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ- దంతాలపల్లి

కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఉమామల్లారెడ్డి అన్నారు. మండలంలోని బీరిశెట్టిగూడెంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరానికి వచ్చిన మహిళలకు గురువారం కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయడంతో పాటు, వారికి అవసరమైన కళ్లద్దాలు, మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది ఏపిఎం సంజీవరావు, సిసి బానోతు వెంకన్న, వివో ఏ పుష్పలత, ఆశాలు పాల్గొన్నారు.

గుడుంబా, నాటు సారాయి స్వాధీనం



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో బుధవారం పర్వతగిరి పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో బస్టాండ్ దగ్గర ఇద్దరు వ్యక్తులు ఒక మగ, ఆడ వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకొని వారి వద్ద గల సంచులను తనిఖీ చేశారు. సంచిలో రెండు ఐదు లీటర్ల ప్లాస్టిక్ కవర్లో నాటు సారాయి గుడుంబా, లేడీ దగ్గర గల సంచిలో నాలుగు రెండున్నర లీటర్ల బాటిల్లో నాటు సారాయి స్వాధీనం చేసుకున్నారు. భూక్య రవి, భూక్య ఈరమ్మ, వీరిద్దరు భార్య భర్తలుగా గుర్తించారు. గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రాజు, సదానందం, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ యూత్ వాలంటీర్ల కొరకు దరఖాస్తులు

నవతెలంగాణ-వరంగల్

నేషనల్ యూత్ వాలంటీర్లుగా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానించడమైంది. ఇది స్వచ్ఛంద సేవ మాత్రమే ఉద్యోగం కాదు. ఎంపికైన వాలంటీర్లకు నెలకు 5000 రూపాయలు గౌరవ వేతనం చెల్లించబడుతుందని, వీరు యువజన సంఘాలు స్థాపన, క్రీడలు, ఆరోగ్యం, అక్షరాస్యత,పారిశుద్ధ్యం, డిజిటల్ ఇండియా, ఇతర సామాజిక అంశాలపై యువతకు చైతన్యపరిచి పలు కార్యక్రమాలు చేపట్టవలసి ఉంటుందని తెలిపారు. విద్యార్హత పదవ తరగతి పాస్ అయి ఉండాలి. ఉన్నత విద్య కంప్యూటర్ పై అవగాహన ఉన్న యువతకు నెహ్రూ యువ కేంద్ర అనుబంధ యువజన సంఘాల సభ్యులకు, మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడును. ఆసక్తిగల యువతి యువకులకు వివరాల కోసం 0870 29 58776,78930 48625 సంప్రదించాలని జిల్లా యోజన అధికారి ఎన్ వై కే ఎస్ అన్వేష్ చింతల ఒక ప్రకటనలో తెలిపారు.

బల్దియా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

2023 సంవత్సరానికి బల్దియా రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ (తూర్పు) శాసన సభ్యులు నన్నపునేని నరేందర్, హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, కమిషనర్ ప్రావీణ్యలు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని రావూరు గ్రామ సర్పంచ్ బండి సంతోష్ కుమార్ ఇటీవల వాగ్దేవి కాలేజీ దగ్గర రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో సంతోష్ తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ లు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.





తోట పవన్‌పై దాడిని ఖండిస్తున్నాం : కాంగ్రెస్

నవతెలంగాణ-కాజీపేట

యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్ పై ఇటీవల జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకూస్ అన్నారు.బుధవారం కాజీపేట మీడియా పాయింట్ లో ఎర్పాటు చేసిన సమావేశంలో అంకుస్ మాట్లాడారు. వరంగల్ కూడా చైర్మన్ సుందర్ రాజ్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికారంలో ఉండి అధికార పదవులను ఎవరికి కట్టబెట్టిందనేది ఎస్బిహెచ్ కాలనీలో కూడా చైర్మన్ సుందర్ రాజు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ సమావేశాన్ని గమనిస్తే అర్థమవుతుందన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి రేవంత్‌రెడ్డి వచ్చి రోడ్ షోలో ప్రజా సమస్యలపై నిలదీశారన్నారు. ప్రజాదరణ చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. యువజన కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు తోట పవన్ హన్మకొండ ఏషియన్ మాల్ ప్రక్కన డబుల్ బెడ్ రూమ్ విషయంపై పేదలకు ఎందుకు పంచడం లేదని పోరాడుతున్నాడని అన్నారు. దీంతో అధికార పార్టీ నాయకులు పవన్ పై దాడి కక్ష సాధింపుతో చేశారనాక్నరు. మ రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల ఉపేందర్, రాజు, ఆరూరి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మహమ్మద్ రహమతుల్లా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సుధీర్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్జర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ములుగు : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు తోట పవన్‌పై దాడి చేయడం అమానుషమని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానోత్ రవిచందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ పాల్గొని మాటాడారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు,ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి భద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కష్ణ,సర్పంచ్ రత్నం భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై బీఆర్ఎస్ నాయకులు దాడి చేయడం అమానుషమని వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. బుధవారం రుద్రారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్ నాయకుల రాజ్యం నడుస్తోందని, వినయ్ భాస్కర్ కనుసన్నల్లోనే తోట పవన్‌పై దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అనుచరులు ఉన్నారని గంజాయి బానిసలు మత్తులో అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. పవన్ పై దాడి చేసిన దుండగులను శిక్షించాలని, వినయ్ భాస్కర్ పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఆత్మకూర్ : యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలను కఠినంగా శిక్షించాలని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్ డిమాండ్ చేశారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ గూండాలు పవన్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ గూండాలు దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. అతనికి ఏమైనా జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. పవన్ పై దాడి చేయించిన వారు ఎమ్మెల్యే అయినా మంత్రి అయినా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ ఘటనపై డిజిపి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని, నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నృత్య రూపకం జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేర్‌లో అంబేద్కర్ జీవిత చరిత్ర, సంఘం శరణం గచ్చామి, ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న నృత్య రూపకం జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వేలేరు మండల కార్యదర్శి వేల్పుల రవి పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదు, అందరివాడు అని అంబేద్కర్ ఆశయాలు లక్ష్య సాధన కోసం రూపొందించిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారితో 24న సాయంత్రం 6 గంటలకు వేలేరు ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నృత్య రూపకం ప్రదర్శిస్తారన్నారు. సామాజిక సంఘాలు, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, అభ్యుదయవాదులు, స్థానిక ప్రజానీకం అందరూ హాజరై తిలకించాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు 9490021004లో సంప్రదించాలన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం సహాయం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన తిర్వాయిముడి రవి, దానక బుచ్చయ్య, పల్నాటి ఎర్ర లాలయ్య లు ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. బాధితల కుటుంబాలకి సభ్యులకు బుధవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంక్షేమ సంఘం (టి డబ్ల్యూ టి యు) రాష్ట్ర అధ్యక్షులు పొదెం కష్ణ ప్రసాద్ వారి ఒక్కొక్క కుటుంబాలకు దశదిన కర్మలకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పొదెం కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అనుకోకుండా ఇటీవల మతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్తులోనూ తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, సర్పంచ్ లు గౌరమ్మ, గౌరబోయిన నాగేశ్వరరావు, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దూరి రాములు, మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ లు మంకిడి నర్సయ్య, నర్సింహులు, నాయకులు టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రంగు సత్యనారాయణ, యాలం విక్రం, నాయకులు సయ్యద్ హుస్సేన్, మేడిశెట్టి అద్దాల సమ్మయ్య, ముంద్రాతి శ్రీను, కొంకతి సత్యం, లంజపల్లి వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సీఎన్ఆర్ చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల లారీ ఢీకొని ప్రమాదవశాత్తు చనిపోయిన బాణాల రమేష్ కుటుంబాన్ని బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల నారాయణరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ,ఆర్థిక సహాయం చేసి చేయుతనిచ్చారు. బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అనంతరం మతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గోడిసె గట్టయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్ కు నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ నాయనమ్మ తోట అనసూర్యమ్మ(102) మంగళవారం మధ్యాహ్నం మతి చెందగా మండలంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ(ఎం) ఇతర రాజకీయ పార్టీల నాయకులు బుదవారం రమేష్ ను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు పచ్చ శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, డైరెక్టర్లు చిట్టీమల్ల రజిత సమ్మయ్య, నర్రా శ్రీధర్, డేగల ఆదినారాయణ, సునిత రామారావు, బీఆర్ఎస్ యడ్లపల్లి నర్సింహారావు, పోలిన హరిబాబు, కటికనేని సత్యనారాయణ, మల్లికంటి శంకర్, చల్లగురుగుల తిరుపతి, చదలవాడ సాంబశివరావు, రాయసాబ్, పేరయ్య, కర్రీ శ్రీను, ప్రవీణ, హుస్సేన్, ఊడుగుల శ్రీనివాస్ యాదవ్, తుక్కాని శ్రీనివాస్, సందీప్, నాగేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

ప్రహరీ కోసం నిధులు కేటాయిస్తా

జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు



అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం ఆక్రమాలకుల గురి కాకుండా చుట్టు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య తెలిపారు. కలెక్టర్‌ను జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్, మాదిగ దండోరా,ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కమిటీ సభ్యులు బుధవారం కలిసి బండారుపల్లి రోడ్డుకు అంబేద్కర్ భవన్‌కు స్థలం కేటాయించి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ భవన నిర్మాణం కాల యాపన చేస్తున్నారని విన్నవించారు. ఈ సందర్భంగా మాదిగ దండోరా జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రవి కలిసి వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా హెడ్ క్వార్టర్‌లో అంబేద్కర్ భవన్ స్థలం ఎవరైనా ఆక్రమించుకోవాలని చూస్తే ఊరుకోనేది లేదన్నారు. తప్పనిసరిగా చుట్టూ ప్రహరీ అంచనా వ్యయం తీసుకొస్తే ప్రహరీ నిర్మిస్తామన్నారు. జిల్లాలో అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్స్)కు ఫైనాన్షియల్ అప్రూవల్ ఇబ్బందులు అవుతున్నందున 10, 15 రోజులలో ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లాలో అన్ని భవనాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, జిల్లా నాయకులు నద్దునూరి రమేష్ పాల్గొన్నారుర.



గోపాల్పూర్ సంఘమిత్ర పురుషుల పొదుపు సంఘం

నూతన అధ్యక్షుడిగా కృష్ణమూర్తి

నవతెలంగాణ-ఎల్కతురి

బుధవారం సంఘమిత్ర పురుషుల పొదుపు సంఘం గోపాల్పూర్ సంఘ నాలుగవ వార్షిక మహాసభ ఎలుకతుర్తి పురుష పొదుపు సమితి అధ్యక్షులు కాళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఎన్నికలు బుధవారం జరిగాయి. ఈ ఎన్నికలలో కంచర్ల కృష్ణమూర్తి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎండి రఫిక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ సంఘం ఎదుగుదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సంఘ అభివద్ధికి తోడ్పడుతానని తెలిపారు.

అక్రమ ఇసుక దందాను అరికట్టాలి

ఇసుక లారీల యాజమానుల సంక్షేమ సంఘం

నవతెలంగాణ -హన్మకొండ



ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కొందరు ఇసుక లారీల యజమానులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని వారి బారి నుండి రక్షించాలని ఇసుక లారీల యజమానుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఇసుక లారీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ముఖ్య నాయకులు రవి కిషోర్, శ్రీనివాస నాయుడు, చెంచు రాజు, ఇతర నాయకులతో కలిసి వారు మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక లారీ ఇసుక కు 14 వేల రూపాయలు డిడి చెల్లించాలని మిగతా ఖర్చులతో కలిపి రూ.20 వేలకు పైగా ఖర్చు అవుతుందని అన్నారు. కానీ లారీ అసోసియేషన్ ముఖ్య నాయకులు దాదాపు పదిమంది సిండికేట్ గా తయారై కేవలం 11 వేల రూపాయలు అనధికారికంగా ఖర్చు చేసి దాదాపు రోజుకు 150 ట్రిప్పులు అంటే రూ.70 లక్షలు నెలకు రెండు కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి తమ పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార నాయకుల అండదండలతో టీఎస్ ఎండిసి చెక్ పోస్ట్, జమ్మికుంట, హుజూరాబాద్, ఎలుకతుర్తి, హసన్‌పర్తి, కేయూ పోలీస్ స్టేషన్లకు, జమ్మికుంట హుజురాబాద్ ఆర్టీవోలకు మామూలు ఇచ్చుకుంటూ దర్జాగా ఇసుక దందా చేస్తున్నారని ఆరోపించారు. నిబంధన ప్రకారం రూ.14000 చెల్లిస్తే 23 టన్నులు మాత్రమే ఇసుక తేవాలని, కానీ వారు అనధికారికంగా ఒక్క లారీలో 40 నుండి 50 టన్నుల ఇసుక తీసుకువస్తున్నారని అన్నారు. అక్రమ దందా చేస్తున్న వాహనాలన్నీ ఆర్టీవో టీఎస్ ఎండిసిలో బ్లాక్ లిస్టులో పెట్టారని అన్నారు. అయినా అధికారులు వాటిని ఆపకుండా దర్జాగా సిటీలోనికి అనుమతి ఇస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వారి లారీలను ఆపాలని డిమాండ్ చేశారు. పోలీస్ కమిషనర్ రంగనాథ్ కి కూడా ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సమావేశంలో విజేందర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, మల్లారెడ్డి అనంతరెడ్డి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



'న్యూ లయోలా'40వ వార్షికోత్సవ వేడుకల ఆహ్వానం

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

హనుమకొండ కుమార్‌పల్లి మార్కెట్ పరిధి న్యూ లయోలా హై స్కూల్ లో 40 వ వార్షికోత్సవ వేడుకలను మార్చి 4 న అంబెడ్కర్ భవన్ లో సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నారు. బుధవారం హనుమకొండ ఏసీపీ వి కిరణ్ ను వేడుకలు ఆహ్వానించారు. న్యూ లయోలా హై స్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, సుప్రజ, కార్తీక్, సౌజన్య, వాజిద్ అలీ మరియు పదవ తరగతి విద్యార్థులు ఉన్నారు.

అంబేద్కర్ నేషనల్ అవార్డుకు దామెర కరుణ ఎంపిక

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

అంబేద్కర్ నేషనల్ అవార్డు - 2023కు గాను ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాదామెర కరుణ ఎంఎ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు బుధవారం ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్, బీఎస్పీఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయములో అందజేశారు. ఈ సంవత్సరం మార్చి 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 6వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. ఈఆవార్డ్ లెటర్ అందజేసిన వారిలో బీఎస్పీఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకష్ణ. అవార్డు సెలెక్షన్ నేషనల్ కమిటీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

'దరఖాస్తుల స్వీకరణ'

నవతెలంగాణ - ములుగు

2023-24కుగాను బెస్ట్ అవైలబల్ పాఠశాలలో చేరేందుకు, ములుగు జిల్లాలో, అర్హత గల ప్రైవేట్ ఉన్నత పాఠశాలల నుండి ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారిని పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి బుధవారం తెలిపారు. 1 వ తరగతి నాన్ రెసిడెన్షియల్, 5 వ తరగతి రెసిడెన్షియల్ కొరకు, ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు, ఈ నెల 22 నుండి మార్చి 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విడిగా వసతిగృహం, మౌలిక వసతులు కలిగి ఉండాలని, పాఠశాలలు గడిచిన ఐదేళ్లలో పదో తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత, 50 శాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత కలిగి ఉండాలని కోరారు. మార్చి 5 వరకు దరఖాస్తులు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

హాత్ సే హాత్ జోడోయాత్రలో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల,మొగుళ్ళ పల్లి మండ లాల్లో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, మండలంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

డీబీఎం-31,10ఆర్ కాలువ ద్వారా అందని నీరు

పంటలు ఎండిపోతున్నాయని ఆందోళనలో రైతులు

నవతెలంగాణ - శాయంపేట



పంటలకు సాగునీరు అందించడానికి నిర్మించిన డిబిఎం 31, 10 ఆర్ కాలువ ద్వారా సాగునీరు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా పంటలకు సాగునీరందిస్తుండగా 10 ఆర్ కాలువ ప్రక్కన ఆయకట్టు రైతులు మొక్కజొన్న పంట సాగు చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న మధ్యస్థ దశలో ఉందని, కొన్నిచోట్ల పీచు వేసే దశకు చేరుకున్నాయని రైతులకు తెలిపారు. బుధవారం ఉదయం నుండి సాగునీరు సరఫరా కాకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఎస్సారెస్పీ అధికారులు స్పందించి ఉపకాలవల ద్వారా సాగునీరు అందించి పంటలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.

బాధిత కుటుంబాలకు పలువురి పరామర్శ

నవతెలంగాణ - కాజీపేట



గ్రేటర్ వరంగల్ కాజీపేట 63వ డివిజన్ భారాస ఎస్సి సెల్ అధ్యక్షులు కళ్యాణ్ తండ్రి ఇటీవల మరణించగా బాధిత కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం విజయభాస్కర్ బుధవారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ములుగు : మృతుడి కుటుంబానికి ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహాయం అందించి సహదయాన్ని చాటుకున్నారు. ములుగు మండల కేంద్రానికి చెందిన బాణాల రాజయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న తస్లీమా బుధవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మరణం బాధాకరమని, మతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు.సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులు అందించి సహదయాన్ని చాటుకున్నారు,తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్థులు ఉన్నారు.

వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని లీల గార్డెన్‌లో మల్యం గంగయ్య కూతురి వివాహానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే సీతక్క బుధవారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషాకిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్,మాజీ సహకార సంఘం చైర్మన్ కునురూ అశోక్ గౌడ్, తండాల శ్రీను,అడ్వకేట్ సారంగపాణిమైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు,తదితరులు పాల్గొన్నారు.

ములుగు : ములుగు పట్టణంలో నీ లీలా గార్డెన్ లో జరిగిన ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ మల్కమ్ గంగయ్య కూతురు అనంత -మహేష్ ల కల్యాణమహొత్సానికి హాజరై నూతన వధూవరులను జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్ బుధవారం ఆశీర్వదించారుర.

మల్హర్‌రావు : మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను అశ్విర్వదించారు. రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు గోనే శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, చిన్నతుండ్ల సర్పంచ్ పులిగంటి మమత నరసయ్య, నాయకులు పులిగంటి రామయ్య, సదానందం, నవీన్, బండ రాజు, దిలీప్ రావు, పులిగంటి సడువలి,ఐలి సతీష్,కుంభం సురేష్, మల్లేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండలంలోని కుదురుపల్లి గ్రామంలో మెండె మల్లయ్య కూతురు శ్రీజ కళ్యాణ వేడుకల్లో బుధవారం వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, సర్పంచ్ శ్రీపతిబాపు, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు.



క్రీడలతో జాతీయభావం పెరుగుతుంది

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ- తాడ్వాయి

క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వంతో పాటు జాతీయభావం పెంపొందుతుందని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. బుధవారం మండలంలోని బోటి లింగాల గ్రామంలో ఊకే వంశీ వర్ధన్ జ్ఞాపకార్థం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, క్రీడాకారులతో కలిసి స్థానిక సర్పంచ్ ఊకే మౌనిక అధ్యక్షతన ప్రారంభించారు. అనంతరం పగిడిద్దరాజు పూజారి లచ్చు పటేల్ అధ్యక్షతన జాతర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగ పడతాయన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపుకు నాందిగా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండలం వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మధుర కోళ్ల తిరుపతి, పగిడిద్ద రాజు పూజారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అర్యం లచ్చు పటేల్ మాజీ ఎంపిటిసి పోతురాజు, క్రీడాకారులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

ఏఐసీసీ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, కర్ణాటక రాష్ట్ర ఇంచార్జి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశంలో దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడారు పార్టీ బలోపేథానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని కోరారు.రాబోయే శాసన సభ, లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగన్వాడి టీచర్లకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని పంబాపూర్ సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లకు రెండు రోజుల శిక్షణ తరగతులు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో మంగళవారం, బుధవారం రెండు రోజులు శిక్షణా తరగతులు సూపర్వైజర్ శారద నిర్వహించారు. సిడిపిఓ మల్లీశ్వరి హాజరై మాట్లాడారు. బలహీనమైన నవజాత శిశువుల సంరక్షణ, అదనపు ఆహారం బలహీనంగా ఉన్న పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడం తదితర అంశాలపై అంగన్వాడి టీచర్లకు అవగాహనకల్పించి శిక్షణ ఇచ్చారు. మూడు సంవత్సరాల నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలతో సమగ్ర వికాసం తోడ్పడుతుందని అన్నారు. బాల్య దశలో పిల్లలు మానసిక పెరుగుదల ఎక్కువగా ఉంటుందని చెప్పారు. దానికి తోడ్పడే లా వారి సమగ్రాభివద్ధికి పూర్వ ప్రాథమిక విద్య ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శారద పోషణ అభియాన్ స్టాఫ్ శ్రావణి పంబాపూర్ సెక్టర్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

గండ్ర దంపతుల పాలనలో అభివృద్ధి శూన్యం

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి

నవతెలంగాణ - శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హయాంలో జరిగిన అభివద్ధి శూన్యమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ ఉప్పురాజు, పత్తిపాకలో కానుగుల నాగరాజు అధ్యక్షతన బుధవారం కార్నర్ సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. శాయంపేట నుండి ఆత్మకూరు వరకు సంవత్సరాలు గడుస్తున్న రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటని అన్నారు. మండలానికి 108 అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం తో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి బీజేపీ మంజూరి చేసిందన్నారు. అలాగే అనేక పథకాలతో ప్రజలను అభివృద్ధి చేసోందన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ప్రజలే తెలంగాణ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ, నాయకులు మొగిలి, తాటికొండ రవికిరణ్, శ్రీకాంత్, రామకష్ణ, రాకేష్ రెడ్డి, మల్లారెడ్డి, రమాదేవి, స్వరూప, రమణారెడ్డి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేయడం హేయమైన చర్య

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

కేటీఆర్ పర్యటన సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల రాజ్ కుమార్ ను చిట్యాల పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం ఇవ్వడం ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు. విద్యార్థుల సమస్యల పైన విద్యార్థి సంఘ నాయకుడైన రాజకుమార్ గతంలో రెండుసార్లు జిల్లాకు వచ్చిన నాయకులకు వినతిపత్రం అందజేసినట్లు గుర్తు చేశారు. ఈనెల 23న కేటీఆర్ రాక సందర్భంగా రెండు రోజుల ముందుగానే ఒక విద్యార్థి సంఘ నాయకుని అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. సమస్యలు తెలుసుకోవడానికి మంత్రి పర్యటన ఉంది కానీ నాయకుల భజన కోసం కాదన్నారు. అరెస్టు చేసిన విద్యార్థి సంఘ నాయకుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి, కార్యవర్గ సభ్యుడు చదువు రామచంద్రారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి,శ్రీనివాస్, రఘు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదు

చిట్యాల: బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం సరైన విధానం కాదని భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు బుధవారం మండలం కేంద్రానికి చెందిన ఏబీవీపీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు వేల్పుల రాజకుమార్‌ని అక్రమంగా అరెస్టు చేయగా అతను 72 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా కీర్తి రెడ్డినల్ల బ్యాడ్జీలతో సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అక్రమ అరెస్టులతోనే ప్రశ్నించే వారిని అడ్డుకోవడం అక్రమంగా అరెస్టు చేయడం కేసులు పెట్టడం హేయమైన చర్య అని అన్నారు. బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు జిల్లా కార్యదర్శి రాజేందర్ బి జె వై ఎం మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్ కిసాన్ మండల అధ్యక్షులు రాయని శ్రీనివాస్ ఉపాధ్యక్షులు రవీందర్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

మొగుళ్ళపల్లి : రైతు ప్రభుత్వం అని చెప్పుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొనుగోలు కేంద్రం పేరుట రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు ఇటీవల మండల కేంద్రంలోని పెద్ద కోమటిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు రావలసిన ఐదు లక్షల అవకతవకలపై ఆమె మండిపడ్డారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని రైతులు దోపిడీకి గురవుతున్నారంటే ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి,రాష్ట్ర కార్య వర్గ సభ్యులు చదువు రాం చంద్రారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.